తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నారదాసు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
మంగళవారం
9 జూలై 2024
సంపుటి : 02
సంచిక : 37
పేజీలు : 10
వెల రూ.5.00


Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## సినిమాల్లో దివ్యాంగులను కించపరచొద్దు

- వ్యంగ్య వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు
- నిర్మాతలకు సుప్రీం కఠిన ఆదేశాలు జారీ

**తరంగాలు న్యూఢిల్లీ,**
చలనచిత్రాలు, దృశ్యమాధ్యమాల్లో దివ్యాంగుల చిత్రీకరణపై నిర్మాతలకు సుప్రీంకోర్టు కఠిన ఆదేశాలు జారీ చేసింది. వైకల్యంపై కించపరిచే వ్యాఖ్యలు లేదా వ్యంగ్య వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని కోర్టు పేర్కొంది. -మిగతా 2 లో



## షెడ్యూల్ ప్రకారమే డీఎస్సీ పరీక్షలు

-స్పష్టం చేసిన తెలంగాణ విద్యాశాఖ

హైదరాబాద్,
తెలంగాణలో షెడ్యూల్ ప్రకారమే డీఎస్సీ పరీక్షలు నిర్వహించాలని విద్యాశాఖ నిర్ణయించింది. ప్రస్తుత నోటిఫికేషన్‌ను రద్దు చేసి మరిన్ని పోస్టులను జత చేసిన మెగా డీఎస్సీ నిర్వహించాలన్న డిమాండ్‌తో అభ్యర్థులు ఆందోళన చేస్తున్నారు. -మిగతా 2 లో

# యుద్ధ ప్రాతిపదికన స్కిల్ యూనివర్సిటీ





- అసెంబ్లీ సమావేశాలకు ముందే ఏర్పాటు
- ఐఎస్‌బి తరహాలో బోర్డు ఏర్పాటుకు చర్యలు
- విద్యారంగ, పారిశ్రామిక ప్రముఖులలకు సూచన
- ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ సందర్శించిన సిఎం రేవంత్

**తరంగాలు -హైదరాబాద్,**
రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు జరగాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ నెలాఖరున జరిగే అసెంబ్లీ సమావేశాలకు ముందే జులై 23 లోపు స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు అవసరమైన స్పష్టమైన ప్రతిపాదనలతో నివేదిక సమర్పించాలని పరిశ్రమల శాఖ, విద్యా శాఖ అధికారులతో పాటు పారిశ్రామిక రంగ ప్రముఖులకు సీఎం సూచించారు. వాటిని పరిశీలించి ఇరవై నాలుగు గంటల్లో ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకుంటుందని ప్రకటించారు. వివిధ రంగాలకు చెందిన పారిశ్రామిక ప్రముఖులతో ముఖ్యమంత్రి సోమవారం మధ్యాహ్నం గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీలో స్కిల్ డెవలప్మెంట్ పై సమావేశ మయ్యారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, -మిగతా 2 లో



## పీర్జాదిగూడ నిర్మాణాల కూల్చివేత అక్రమం

- అన్ని అనుమతులు తీసుకున్నాక కూల్చివేస్తారా
- మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి దురాగతమే ఇది
- మండిపడ్డ బిఆర్ఎస వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

**తరంగాలు హైదరాబాద్,**
పీర్జాదిగూడ నగర పాలక సంస్థ పరిధిలోని సర్వే నంబర్ 1లో ఉన్న భారీ నిర్మాణాలను సోమవారం ఉదయం అధికారులు కూల్చివేసిన ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మీ కాంగ్రెస్ నాయకులు అమ్మిన, మీ కాంగ్రెస్ ప్రభుత్వం క్రమబద్ధీకరణ చేసిన ప్లాట్లలో నిర్మించుకుంటున్న ప్రజల ఇండ్లను మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఏమి ఆశించి ఈరోజు కూలగొట్టించాడో ఒకసారి విచారణ చేయించండి. ప్రజా పాలనలో ప్రజలకు మద్దతుగా వెళ్లిన బీఆర్ఎస్ నాయకులను పోలీసులతో నిర్బంధిస్తారా..? మీకు అన్నగా ప్రచారం చేసుకుంటూ సుధీర్ రెడ్డి మేడ్చల్ అసెంబ్లీ పరిధిలో చేస్తున్న అరాచకాలపై మీరు ఇంటెలిజెన్స్ నివేదిక తెప్పించుకోండి. లేదంటే ప్రజలు తిరగబడుతారు. మీ నిర్బంధాలు ప్రజాగ్రహాన్ని నిలువరించలేవు.అని కేటీఆర్ తేల్చిచెప్పారు. అమాయక ప్రజలకు ఈ ప్లాట్లు అమ్మింది కాంగ్రెస్ నాయకుడు రాందాస్ గౌడ్, మరో కాంగ్రెస్ నాయకుడు జగదీశ్వర్ రెడ్డి, -మిగతా 2 లో

## ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన పెళ్లి..

- కొడుకు వివాహానికి ముకేశ్ అంబానీ భారీగా ఖర్చు




**తరంగాలు న్యూఢిల్లీ,**
సాధారణ మధ్యతరగతి కుటుంబాలే పెళ్లిళ్ల విషయంలో ఆర్భాటాలకు పోతుంటారు. అలాంటిది కుబేరుడి ఇంట పెళ్లి ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అందులోనూ ఈ తరంలో చివరి పెళ్లి. -మిగతా 2 లో



## డాలర్ దెబ్బకు రూపాయి విలవిల

- రూపాయిని నిలబెట్టే మార్గమేదీ ?
- ఫలించని దిద్దుబాటు చర్యలు

**తరంగాలు -ముంబయి,** అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ రోజురోజుకు పతనం అవుతోంది. ఇది మరింతగా అగాథంలోకి పడిపోతోంది. దేశ చరిత్రలో ఎప్పుడూ -మిగతా 2 లో




## తెలుగు రాష్ట్రాలకు భారీ వర్షం

-తెలంగాణజిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ

హైదరాబాద్
వర్షాకాలం వచ్చి నెల దాటినా తెలుగు రాష్ట్రాలు ఇప్పటి వరకు సరైన వర్షాలు లేవు. పైగా ఉక్కపోత కొనసాగుతోంది. అడపాదడపా వర్షాలు పడుతున్నా... భూగర్భజలాలు కూడా పైకి రాలేదు. దీంతో... ఇంకా వేసవికాలం కొనసాగుతూనే ఉందా..? అని అనిపిస్తోంది. హైదరాబాద్‌లో -మిగతా 2 లో

# వైఎస్ స్ఫూర్తితోనే ఆరు గ్యారెంటీల అమలు

- ఆయన పాదయాత్రతోనే కాంగ్రెస్‌కు అధికారం
- పార్టీకోసం కష్టపడ్డవారికి పదవులు ఇస్తాన్నామన్న సిఎం
- ఆగస్ట్ 15 కల్లా రుణమాఫీ చేసి తీరుతామన్న భట్టి
- వైఎప్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ నేతల నివాళి



**తరంగాలు-హైదరాబాద్,**
దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డికి కాంగ్రెస్ నేతలు ఘనంగా నివాళి అర్పించారు. ఆయన జయంతిని పురస్కరించుకుని సెం రేవంత్ రెడ్డి, డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క తదితరులు నివాళి అర్పించారు. వైఎస్ విగ్రహానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ నివాళు లర్పించారు. వైఎస్ఆర్ 75వ జయంతి సందర్భంగా బంజారాహిల్స్‌లోని సిటీ సెంటర్ వద్దనున్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేశారు. ఫొటో ఎగ్జిబిషన్‌ను సందర్శించారు. అనంతరం గాంధీభవన్‌లో జరిగిన కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రులు శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ఇన్చార్జ్ దీపాదాస్ మున్షి, కేవీపీ రామచంద్రారవు, ఎమ్మెల్యేలు, -మిగతా 2 లో

## నీట్ పేపర్ లీక్ ఎంతమందికి చేరింది

- పేపర్ లీకైనట్లు స్పష్టమవుతున్నందున ఇది తేలాలి
- ఎలా లీక్ అయ్యిందో కూడా తేల్చాలి
- దర్యాప్తు నివేదికను సమర్పించాలని ఆదేశాలు
- నీట్ లీక్‌పై ధర్మాసనం విచారణ..వాయిదా



**న్యూఢిల్లీ,**
దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపిన నీట్ యూజీ 2024 పరీక్ష అక్రమాల వ్యవహారంపై సుప్రీంకోర్టు సోమవారం కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ పరీక్షలో పేపర్ లీకైన మాట వాస్తవమేనని -మిగతా 2 లో

తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL / 2022 / 83463

# సినిమాల్లో దివ్యాంగులను కించపరచొద్దు

(మొదటి తరువాయి)

దివ్యాంగులను సినిమాలు, ఆర్థిక చిత్రాల ద్వారా చిన్నచూపు చూడరాదని, వారి విజయాలను ప్రదర్శించాలని కోర్టు తన తీర్పులో పేర్కొంది. ఇన్‌సెన్సిటివ్ లాంగ్వేజ్ హ్యాండిక్యాప్డ్ (పిడబ్ల్యుడి)కి భిన్నంగా దృశ్య మాధ్యమంలో దివ్యాంగులను చిత్రీకరించేందుకు ఒక ఫ్రేమ్‌వర్క్‌ను సిద్ధం చేస్తున్నామని సీజేఐ తెలిపారు. సినిమాల్లో.. వారిని కించపరిచే భాష.. దివ్యాంగుల పట్ల సమాజం యొక్క లక్ష్య వైఖరిని వక్రీకరిస్తుందని పేర్కొన్నారు.ఆంఖ్ మిచౌలీ చిత్రంలో ప్రత్యేక దివ్యాంగులను అవమానకరంగా చిత్రీకరించారంటూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. వికలాంగ హక్కుల కార్యకర్త నిపున్ మల్హోత్రా దాఖలు చేసిన ప్రజాహిత వ్యాజ్యంపై సీజేఐ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్దివాలాతో కూడిన ధర్మాసనం ఈ తీర్పునిచ్చింది. పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది సంజయ్ ఘోష్, న్యాయవాది జై అనంత్ దేహద్రాయ్, పుల్కిత్ అగర్వాల్ హాజరయ్యారు. విచారణ సందర్భంగా.. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (%జదీఖీజ%) తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు హాజరు కాగా.. చిత్ర నిర్మాత సోనీ పిక్చర్స్ ఇండియా తరపున సీనియర్ న్యాయవాది పరాగ్ పి త్రిపాఠి తన వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా దివ్యాంగులను కించపరిచే వ్యాఖ్యలు చేయకుండా చిత్ర నిర్మాతలు మరియు దృశ్య మాధ్యమాలకు సుప్రీంకోర్టు అనేక కఠినమైన మార్గదర్శకాలను కూడా జారీ చేసింది."వికలాంగ సంస్థాగత వివక్షకు దారితీసే పదాలు ప్రతికూల స్వీయ-ప్రతిబింబానికి దారితీస్తాయి. డైరెక్టర్లు దివ్యాంగులను కించపరిచేలా, వివక్షకు గురిచేసేలా సినిమాల్లో పాత్రలు ఉండొద్దు. వారి బలహీనతల గురించి వైద్యుల సమాచారాన్ని పరిశోధించాలి. దివ్యాంగులపై చిత్రీకరించిన ప్రతి అంశం అపోహలకు దూరంగా ఉండాలి. వైకల్యాలున్న వ్యక్తులు సూపర్ పవర్‌లను మెరుగుపరుచుకున్నారని చెప్తుంటారు.. ఇది అందరి విషయంలో జరగగ పోవచ్చు. మామూలు వ్యక్తుల నిర్ణయంలో సమాన భాగస్వామ్యం ఉండాలి. హక్కులపై కన్వెన్షన్ %ూఔణ%ల హక్కులను పరిరక్షించే చర్యలను కలిగి ఉంటుంది. వారి హక్కులను సమర్థించే సమూహాలతో సంప్రదించిన తర్వాత మాత్రమే వారిని చిత్రీకరించడానికి అనుమతిస్తుంది. అప్పుడు మేము శిక్షణ మరియు సెన్సిటైజేషన్ కార్యక్రమాలను ప్రస్తావించాము." అని అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది.

# యుద్ధ ప్రాతిపదికన స్కిల్ యూనివర్సిటీ

(మొదటి తరువాయి)

ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుపై అధికారులతో పాటు ప్రముఖుల అభిప్రాయాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ప్రాంగణంలోనే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తే బాగుంటుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. అటు ఐటీ కంపెనీలతో పాటు ఇటు పరిశ్రమలన్నింటికీ అందుబాటులో ఉన్నందున ఈ సిటీ ప్రాంగణంలో వర్సిటీ ఏర్పాటుకు ఉన్న అవకాశాలు పరిశీలించాలని చెప్పారు. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు ఐ.ఎస్.బీ తరహాలో ఒక బోర్డును ఏర్పాటు చేయాల్సి ఉంటుందని చర్చ జరిగింది. అప్పటివరకు ఈ సమావేశానికి హాజరైన ప్రతినిధులందరినీ తాత్కాలిక బోర్డుగా భావించాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. స్కిల్ యూనివర్సిటీలో ఏమేం కోర్సులుండాలి, ఎలాంటి పాఠ్యాంశాలు ఉండాలి.. పరిశ్రమల అవసరాలు తెలుసుకొని, వాటికి అనుగుణంగా యువతకు ఉద్యోగ అవకాశాలు ఉండేందుకు ఏయే నైపుణ్యాలపై కోర్సులు నిర్వహించాలనేది ముందుగా అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. అధునాతన పరిజ్ఞానం అందించేలా ఈ స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలనేది తమ ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. ఆర్థికపరమైన అంశాలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో, కరిక్యులమ్, కోర్సులకు సంబంధించి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో చర్చించాలని చెప్పారు. ఎర్ణీత గడువు పెట్టుకొని ప్రతిపాదనలు రూపొందించాలని, కేవలం 15 రోజుల వ్యవధి ఉన్నందున ప్రతీ అయిదు రోజులకోసారి సమావేశం కావాలని సీఎం వారికి దిశా నిర్దేశర చేశారు. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో ఈ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలా.. ప్రభుత్వమే ఈ బాధ్యతలను చేపట్టాలా... మరేదైనా విధానం అనుసరించాలా.. అనేది కూడా పరిశీలించాలని అధికారులను సీఎం ఆదేశించారు. ÷ఔనివర్సిటీ ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు, ప్రాజెక్టు రిపోర్టులన్నీ తయారు చేసేందుకు ఆ రంగంలో నిపుణులైన ఒక కన్‌స్టలెంట్ ను నియమించుకోవాలని సీఎం చెప్పారు. యూనివర్సిటీ వ్యవహారాలకు పరిశ్రమల శాఖ నోడల్ డిపార్టుమెంట్ గా వ్యవహరిస్తుందన్నారు. ఐటీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, ఇన్వెస్ట్ మెంట్స్ ప్రమోషన్ స్పెషల్ సెక్రటరీ విష్ణు వర్ధన్ రెడ్డి, డాక్టర్ రెడ్డిస్ ల్యాబ్ ఛైర్మన్ సతీష్ రెడ్డి, భారత్ బయోటెక్ హరి ప్రసాద్, క్రెడాయ్ ప్రెసిడెంట్ శేఖర్ రెడ్డి, ఐ ల్యాబ్స్ శ్రీనిరాజు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మావేశానికి ముందు ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీలో నిర్మిస్తున్న కన్వెన్షన్ సెంటర్ ను ముఖ్యమంత్రి పరిశీలించారు. దాదాపు ఇరవై నిమిషాల పాటు కలియ తిరిగి అందులో ఉండే సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. అక్కడే కాలేజీ సిబ్బందితో కలిసి గ్రూప్ ఫొటో దిగారు.

# వైఎస్ స్ఫూర్తితోనే ఆరు గ్యారెంటీల అమలు

(మొదటి తరువాయి)

ఎమ్మెల్సీలు, పార్టీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో సంక్షేమాన్ని గుర్తు చేసేది వైఎస్సార్ పాలన అని, వైఎస్ ముద్ర పేదల గుండెల్లో బలంగా ఉందని, ఆరు గ్యారంటీలకు వైఎస్ఆర్ స్ఫూర్తి అని అన్నారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. వైఎస్ఆర్ పాదయాత్రతో గతంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఇటీవల రాహుల్ గాంధీ పాదయాత్రతో పలు రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన ప్రతిపక్షంగా ఉంది. రాహుల్‌ను ప్రధాని చేయాలని వైఎస్ఆర్ సంకల్పించారు. రాహుల్‌ను ప్రధానిని చేస్తేనే పేదలకు సంక్షేమం అందుతుంది. వైఎస్ఆర్ స్ఫూర్తితోనే రాహుల్‌ను ప్రధానిని చేసే విధంగా మనం ముందుకెళ్లాలని అన్నారు. వైఎస్ఆర్ ఆశయం అంటే సంక్షేమం, అభివృద్ధి. మూసీ ప్రక్షాళన చేయాలనే ఆలోచన వైఎస్ఆర్ స్ఫూర్తితోనే ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపునకు కృషి చేసిన వారికి ఛైర్మన్ పదవులు ఇచ్చాం. ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది. రాహుల్ గాంధీ నాయకత్వానికి వ్యతిరేకంగా వెళ్లేవారు వైఎస్ వారసులు కాదు. పీసీసీ అధ్యక్షుడిగా మూడు సంవత్సరాలు ఎన్నో ఒడిదొడుకులను ఎదుర్కొన్నా అని రేవంత్ తెలిపారు.దేశానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే తన లక్ష్యమని వైఎస్ అనేవారని, కాలం కాటువేసిందో, దురదృష్టం వెంటాడిందో గానీ రాహుల్ ప్రధాని కాకముందే వైఎస్ చనిపోయారని రేవంత్ రెడ్డి అన్నారు. రాహుల్ పాదయాత్రకు స్ఫూర్తి వైఎస్ చేసిన పాదయాత్ర అని, రాహుల్ పాదయాత్ర కూడా తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కారణమని అన్నారు. రాహుల్ ప్రధాన ప్రతిపక్ష నేతగా రాణిస్తున్నారని, ప్రధాని పదవికి రాహుల్ ఒక్క అడుగు దూరంలోనే అన్నారని, రాహుల్ ప్రధాని కావడం నేటి చారిత్రక అవసరమన్నారు. కష్టపడి రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేయాలని, ఆయనను ప్రధాని చేయడానికి కృషి చేసేవారే వైఎస్ వారసులని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వానికి వ్యతిరేకంగా వెళ్ళేవారు వైఎస్ వారసులు కాదన్నారు. రాజశేఖర్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఈరోజు 35 మందికి కార్పొరేషన్ పదవులు ఇచ్చామన్నారు.

# నీట్ పేపర్ లీక్ ఎంతమందికి చేరింది

(మొదటి తరువాయి)

కోర్టు స్పష్టం చేసింది. అయితే ఎక్కడ ఎలా లీకైందీ, ఎంతమందికి చేరిందన్నది కూడా తెలుసుకోవాల్సి ఉందన్నారు. లీకైన ప్రశ్నపత్రం సోషల్‌మీడియాలో వ్యాప్తి చేశారని తెలిసినా మళ్లీ పరీక్ష నిర్వహించాలని చెబుతాం. కానీ, రీ-టెస్ట్‌కు ఆదేశించే ముందు.. లీకైన పేపర్ ఎంతమందికి చేరిందో తేలాల్సి ఉందని సుప్రీం ధర్మాసనం తెలిపింది. ఇది 23లక్షల మందితో జీవితాలతో ముడిపడిన అంశం అయినందున.. 'నీట్ రీటెస్ట్'ను తాము చివరి అవకాశంగా పరిగణిస్తామని వెల్లడించింది. నీట్ యూజీ ప్రశ్నపత్రం లీకైందని, అవకతవకలు, అక్రమాలు జరిగాయని, పరీక్షను రద్దు చేయాలని సుప్రీం కోర్టులో మొత్తం 38 పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. నీట్ ప్రశ్నపత్రం లీకైంది అన్న విషయం స్పష్టమైంది. పరీక్ష పవిత్రతను దెబ్బతీశారని రుజువైనా లేదా నేరం చేసిన వారిని గుర్తించలేకపోయినా మేం నీట్ రీ-టెస్ట్‌కు ఆదేశిస్తాం. ఈ సందర్భంగా కేంద్రానికి న్యాయస్థానం కీలక ప్రశ్నలు సంధించింది. పేపర్ లీక్ తో ఇద్దరు విద్యార్థులకే సంబంధం ఉందని అంటున్నారు.. కానీ, అది 23లక్షల మంది జీవితాలతో ముడిపడిన అంశం. అందువల్ల, లీక్ ఎలా జరిగింది అనేది తెలుసుకోవాలి. లీకైన పేపర్ ఎంతమందికి చేరిందో గుర్తించారా? ఎలా చేరిందో తెలుసుకున్నారా?లీకేజీతో లబ్దిపొందిన విద్యార్థులపై ఏం చర్యలు తీసుకున్నారు?ఎంతమంది విద్యార్థుల ఫలితాలను హోల్డ్‌లో ఉంచారు?వీటికి సమాధానాలు కావాలి.

# తెలుగు రాష్ట్రలకు భారీ వర్షం

(మొదటి తరువాయి)

ఇంకా వాటర్ ట్యాంకర్లు తిరుగుతూనే ఉన్నాయి. సరైన వర్షాలు పడి ఉంటే... ఇప్పటికే భూగర్భజలాలు మెండుగా ఉండేవి. కానీ... ఈఏడు ఆ పరిస్థితిలేదు. దీంతో... వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు. ఈ సమయంలో చల్లటి వాన కబురు చెప్తోంది భారత వాతావరణ శాఖ. తెలుగు రాష్ట్రాల్లో మూడు రోజుల పాటు వర్షాలు దంచికొడతాయని అంచనా వేస్తోంది. అంతేకాదు... తెలంగాణలో అన్ని జిల్లాలకు ఎల్లో అలర్ట్ కూడా జారీ చేసింది. ఈ వర్షాలతో అయినా ఉక్కపోత పోయి... వర్షాకాలం వచ్చిందే ఫీలింగ్ వస్తుందేమో చూడాలి. శ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఆంధ్రప్రదేశ్ తీరం మీదుగా ఉపరిత ఆవర్తనం కొనసాగుతోంది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో వర్షాలు పడతాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తెలిపింది. ఉపరితల ఆవర్తనం ప్రభావంతో వచ్చే మూడు రోజుల పాటు ఆంధ్రప్రదేశ్ లో వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తున్నారు వాతావరణ శాఖ అధికారులు. ఏపీలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్తున్నారు. అలాగే... రాయలసీమతోపాటు మరికొన్ని చోట్ల భారీ వర్షాలు కురుస్తాయని కూడా తెలిపారు. విశాఖ, పార్వతీపురం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, అనకాపల్లి, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లో ఒక మోస్తరు వర్షం కరవొచ్చని అంచనా వేస్తున్నారు. వర్షం పడే సమయంలో... గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని.. వాతావరణ శాఖ అధికారులు ప్రకటించారు.

# పీర్జాదిగూడ నిర్మాణాల కూల్చివేత అక్రమం

(మొదటి తరువాయి)

కాంగ్రెస్ కార్పొరేటర్ అమర్ సింగ్ కుటుంబం. ఈ ప్లాట్లను 2008లో నాటి సీఎం రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం క్రమబద్ధీకరించింది. గతంలో రెవెన్యూ అధికారులు ఇది పట్టా భూమిగా ఎన్‌వోసీ జారీ చేశారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి మున్సిపల్ అధికారుల అనుమతి తీసుకొని చాలా మంది ప్రజలు బ్యాంకుల నుంచి రుణాలు తీసుకొని ఇంటి నిర్మాణం చేసుకుంటున్నారు. కానీ మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అధికారులను వేధించి అమాయక ప్రజలు లక్షలు పోసి నిర్మించుకున్న ఇండ్లను ఈ రోజు కూలగొట్టించాడు అని కేటీఆర్ మండిపడ్డారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని సాయిప్రియ, సత్యనారాయణ పురం కాలనీ ఎ÷-లాట్ల యజమానుల సమస్యను శాశ్వతంగా తీర్చాలనే లక్ష్యంతో నాడు బీఆర్ఎస్ ప్రభుత్వం 118 జీవో పరిధిలో చేర్చి ఎ÷-లాట్ ఓనర్స్‌కు మేలు చేయడం జరిగింది. కానీ ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అసమర్థ ప్రభుత్వం అమాయక ఎ÷-లాట్ ఓనర్స్ ఇండ్లను కూల్చివేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలపై కక్షగట్టి చేస్తున్న వేధింపులకు ప్రజలు ముగింపు పలకడం ఖాయం. భవిష్యత్తులో మా బీఆర్ఎస్ పార్టీ మళ్ళీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ ఎ÷-లాట్ ఓనర్లను న్యాయం చేయడం జరుగుతుందని కేటీఆర్ పేర్కొన్నారు. మా బీఆర్ఎస్ పార్టీ మేయర్ జక్క వెంకట్ రెడ్డిని, కార్పొరేటర్లను మీరు వేధిస్తున్నారు. మేము ఇలా వేధించాలి అనుకుంటే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నామరూపాల్లేకుండా పోయేది. కాంగ్రెస్ ప్రభుత్వం వేధింపులకు మళ్ళీ వడ్డీతో సహా చెల్లిస్తాం. మా నాయకులను, మా మేయర్‌ను, మా కార్పొరేటర్లను కంటికి రెప్పలా కాపాడుకుంటాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# షెడ్యూల్ ప్రకారమే డీఎస్సీ పరీక్షలు

(మొదటి తరువాయి)

ఈ రోజు కూడా పాఠశాల విద్యాశాఖ డైరెక్టరేట్ ముందు అభ్యర్థులు ఆందోళన చేశారు. ఈ ఆందోళనను పట్టించుకోకుండా ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే నిర్వహించాలని విద్యాశాఖ నిర్ణయించింది. దీంతో షెడ్యూల్ ప్రకారం ఈ నెల 11 నుండి వెబ్ సైట్‌లో హాల్ టికెట్స్ అందుబాటులో ఉండనున్నాయి. తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ వెబ్‌సైట్‌లో హాల్ టికెట్స్ ఉండనున్నాయి. ఈ నెల 18 నుంచి వచ్చే నెల 5 వరకు డీఎస్సీ జరగనున్నాయి

# డాలర్ దెబ్బకు రూపాయి విలవిల

(మొదటి తరువాయి)

లేని విధంగా డాలర్ విలువ రూ.83.47కు చేరువయ్యింది. రికార్డు స్థాయికి చేరిన మన విదేశీ మారక నిల్వలు ఇప్పుడు హారతి కర్పూరంలా కరిగిపోతున్నాయి. రూపాయి అదుపునకు ఆర్బీఐ యథేచ్ఛగా డాలర్లను వెదజల్లడం, విదేశీ ఇన్వెస్టర్లు డాలర్లను తరలించుకుపోవడంతో ఇప్పుడు మన వద్ద ఫారెక్స్ నిల్వలు కరిగిపోతున్నాయన్న ఆందోళన కూడా ఉంది. ఇలా ఒకదాని వల్ల మరొకటి పెరిగిపోవడం, తద్వారా రూపాయి మరింత క్షీణించడం, ధరలు ఆకాశాన్నం టడం చకచకా జరిగిపోతాయని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఇది ఆల్‌టైం రికార్డ్ గా చూడాలి. డాలర్ మారకంలో రూపాయి విలువ రికార్డు కనిష్టస్థాయికి పడిపోయి రూ.83.47 వైపు చూస్తున్నది. కరెన్సీ పతనంతో పెట్రోల్, డీజిల్, వంటనూనెలు, పప్పులు తదితరాల ధరలన్నీ ఆకాశాన్ని తాకాయి. రూపాయి పతనాన్ని నిలువరించేందుకు రిజర్వ్ బ్యాంక్ ప్రయత్నాలు చేసినా ఉపయోగం లేకుండాపోయింది. 2014కు ముందు బిజెపి అధికారంలోకి రాకముందు.. డాలర్‌తో రూపాయి విలువ 68కి పడిపోతే నరేంద్ర మోడీ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. రూపాయి ఐసియులో పడిపోయిందని.. తాము అధికారంలోకి వస్తే దేశీయ కరెన్సీని ప్రపంచ మార్కెట్‌లో నిలదొక్కుకునేలా చేస్తామని అనేక గొప్పలు చెప్పారు. ప్రస్తుతం అంతకంటే దారుణమైన స్థితిలోకి రూపాయి పడిపోతున్న ప్పటికీ.. కట్టడి చర్యలు కానరావడం లేదని నిపుణులు విమర్శిస్తున్నారు. దేశీయ గణంకాలు బలహీనంగా చోటు చేసుకో వడానికి తోడు అంతర్జాతీయం గా డాలర్ విలువ పెరగడం రూపాయిని ఒత్తిడికి గురి చేసిందని ఆర్థిక నిపుణులు పేర్కొన్నారు.

# ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన పెళ్లి..

(మొదటి తరువాయి)

అందుకే బోలెడంత సందడి. ఇది చాలదన్నట్టు ఘనంగా నిశ్చితార్థం, అంగరంగ వైభవంగా ప్రీ వెడ్డింగ్ సంబురాలు.. ఇపుడు కనీవినీ ఎరుగని రీతిలో వెడ్డింగ్ వేడుకలు. ఈ వేడుకలు ప్రపంచమే నివ్వెరపోయేలా జరుగుతున్నాయి. ఖర్చు కూడా కళ్లుచెదిరే రేంజ్‌లోనే ఉంది. ప్రపంచమంతా చెప్పుకునే ముచ్చటగా జరగాలి పెళ్లంటే మరి అన్నట్టుగా భారత సంపన్నుడు ముకేశ్ అంబానీ ఇంట్లో వివాహ వేడుకలు జరుగుతున్నాయి. జులై 12న శుభ్ వివాహ్‌తో అనంత్ అంబానీ, రాధిక మూడుముళ్ల బంధంతో ఒక్కటి కానున్నారు. భారతీయ సంప్రదాయ దుస్తులను ధరించి పెళ్లిపీటలపై అనంత్- రాధిక కూర్చోనున్నారు. జులై 13న శుభ్ ఆశీర్వాద్ వేడుక జరగనుంది. జులై 14న వివాహ రిసెప్షన్ జరగనుంది. ఈ వేడుకకు హాజరయ్యే అతిథులందరూ ఇండియన్ చిక్ దుస్తులను ధరించనున్నారు. ఈ వివాహ వేడుకకు సినీ తారలు, రాజకీయ, క్రీడా ప్రముఖులు హాజరుకానున్నారు. అనంత్-రాధిక సంగీత్ కార్యక్రమంలో వారి ప్రేమ కథను వర్ణించే నృత్య ప్రదర్శనను చేయనున్నట్లు తెలుస్తోంది. అలాగే సంగీత్ కార్యక్రమంలో అనంత్-రాధిక స్నేహితుల నృత్య ప్రదర్శనలు ఇవ్వనున్నట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో బాలీవుడ్ సింగర్స్, మ్యూజిక్ డైరెక్టర్స్ పాల్గొననున్నట్లు తెలుస్తోంది.అనంత్ అంబానీ-రాధిక మర్చంట్‌ల వివాహ వేడుక ముచ్చట్లు చూస్తున్నా, ఎంత వింటున్నా.. తనివి తీరడం లేదు. అనంత్ అంబానీ-రాధికా మర్చంట్ పెళ్లికే కాదు.. ఆహ్వాన పత్రిక కూడా హైలేటే. వీళ్ల పెళ్లికి అంబానీ కుటుంబం ఓ స్పెషల్ వెడ్డింగ్ కార్డును తయారుచేయించారు. అందులో వెండితో చేసిన చిన్న గుడి, అందులో బంగారు విగ్రహం కనిపిస్తున్నాయి.

తరంగాలు జాతీయ దిన పత్రిక
RNI. TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# ఘనంగా మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

**-మాదిగ అమరుల త్యాగాన్ని వృధా కానివ్వం :సునీల్ మాదిగ**
**-బోనకల్ మండలం మోటమర్రి గ్రామం**
**-సునీల్ మాదిగను సన్మానించిన మోటమర్రి గ్రామ మాదిగ మహిళలు**

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా : మోటమర్రి :

30 సంవత్సరాల ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు,మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు బోనకల్లు మండలం మోటమర్రి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఖమ్మం జిల్లా ఎమ్మార్పీఎస్ ప్రచార కార్యదర్శి బలవంతపు నరసింహారావు మాదిగ (భీమ్)అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిథిగా ఖమ్మం జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు



కూరపాటి సునీల్ మాదిగ పాల్గొన్నారు. సునీల్ మాదిగ మాట్లాడుతూ..ఈ ఎమ్మార్పీస్ ఉద్యమ 30 సంవత్సరాల ప్రయాణంలో ఎన్నో కష్టాలను బాధలను కుట్రలను ఎదుర్కొంటూ అనుకున్న లక్ష్యం వైపు ప్రయాణం చేస్తూనే సమాజంలో ఉండబడే అనేక సమస్యలపై పోరాడిన చరిత్ర ఉందని తెలంగాణ అమరుల త్యాగాల చరిత్రను ప్రపంచానికి చరిత్ర తెలియజేసిన ఎమ్మార్పీఎస్ ఉందని ఆరోగ్యశ్రీ, వికలాంగుల పెన్షన్, వృద్ధుల వితంతుల పెన్షన్,ఫాస్ట్ ట్రాక్ చట్టం, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ, చట్టం పరిరక్షణ,ఇలా అనేక అంశాలపై పోరాడి విజయం సాధించిన చరిత్ర ఎమ్మార్పీఎస్ ఉందని అనుకున్న లక్ష్యం అతి త్వరలో సాధించి తీరుతాము మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు చిలుకూరి అప్పారావు మాదిగ నంద్రు రాజేశ్వరరావు మాదిగ కన్నె పోగు ప్రభాకర్ మాదిగ బలవంతపు బ్రహ్మం మాదిగ మోటమర్రి గ్రామ మహిళలు పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మా చిన్ననాటి జ్ఞాపకం మా ఇల్లు మాకే కావాలి






**-4-1-6 ఇంటి నెంబర్ గోపి కృష్ణది అయితే అతనికి ఇచ్చేయండి**
**-4-1-5 మా నాన్న కుంజ వెంకట్ ఇల్లు మాకు అప్పచెప్పండి**
**-తప్పుడు పత్రాలతో ఉన్నతాధికారులనే తప్పుదారి పట్టించారు**
**-వారిపై చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయండి**
**-పంచాయతీ సెక్రటరీ పై చర్యలు తీసుకోవాలి**
**-పక్కింటి నెంబర్ తో తప్పుడు పత్రాలతో సొంతం చేసుకున్న ఇల్లు**
**-వెంటనే మా స్థలంలో ఉన్న షాపుని కాలి చేపించాలి**

పినపాక /తరంగాలు

జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో అధికారులతో కుమ్మక్కై నకిలీ పత్రాలు సృష్టించి మా నాన్న ద్వారా వచ్చిన ఆస్తిని అధికారుల అండదండలతో రక్తసంబంధీకుడే మోసం చేశారంటూ మాకు న్యాయం చేయండి అంటూ ప్రజావాణిలో ఫిర్యాదు అందజేసిన పాల( కుంజ ) వెంకట్ కొడుకులు కుమార్తెలు. పూర్తి వివరాల్లోకి వెళితే కల్తీ లలిత బొల్లి కనకదుర్గ కుంజా సమ్మయ్య కుంజ సారయ్య తండ్రి పేరు కుంజ వెంకట్ (పాల వెంకటి). అను మేము భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీ గ్రామపంచాయతీ పరిధిలో సిఎంఆర్ షాపింగ్ మాల్ పక్కన 180 గజాల మా స్థలంలో ఎస్ కే టి వారు షాపింగ్ కట్టినారు. ఆ షాపింగ్ తొలగించి మా జ్ఞాపకమైన మా స్థలాన్ని మాకు అప్పచెప్పాలంటూ కోరుతున్న పాల వెంకట్ బిడ్డలు కొడుకులు. మా అందరికీ ఉండే ఒకే ఆధారం మా నాన్న సంపాదించిన ఈ మా ఇల్లు మాత్రమే.మా తండ్రి కుంజ వెంకటి తండ్రి పేరు కుంజా రామస్వామి కులము కోయ ( పాల వెంకట్ పాల వ్యాపారం చేసేవారు) 1970 వ సంవత్సరం నుండి ఇంటి నెంబర్ 4- 1-5 అనే ఇంటి నెంబర్ లో చిన్ననాటి నుండి ఇక్కడే ఉండే వారం.మా నాన్న 21- 11- 2005 లో చనిపోయినారు. మా ఎవరికి తెలియకుండా మా తమ్ముడు కుంజ గోపికృష్ణ తండ్రి కుంజా వెంకట్ విద్యానగర్ పంచాయతీలో మా నాన్న కుంజ వెంకట్ వీలునామ గోపి కృష్ణకు రాసినట్టు నకిలీ పత్రాలు వీలునామా సృష్టించి తప్పుడు పత్రాలతో పంచాయతీ అధికారులతో కుమ్మక్కై కుంజ గోపి పేరు మీద 4-1-5 అనే ఇంటి నెంబర్ గల మా ఇంటిని 4-1-6 పడమర నివసించే జానీ వాళ్ళ ఇంటి నెంబర్ పెట్టుకొని నకిలీ పత్రాలు సృష్టించి గోపికృష్ణ పేరుమీద మార్చుకోవడం జరిగింది. ఇక్కడ మా ఇంటి స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తున్నారు. ఇది ఆపవలసిందిగా పంచాయతీ సెక్రటరీకి సమాచార శాఖ ద్వారా కూడా ఫిర్యాదు చేయడం జరిగింది కానీ సెక్రటరీ మా అభ్యర్థనను తిరస్కరించడం జరిగింది. మేము 2-7- 2023లో కలెక్టర్ కి కూడా ఫిర్యాదు చేయడం జరిగింది. కానీ కలెక్టర్ ని కూడా తప్పుడు పత్రాలతో తప్పుదారి పట్టించినారు.మా నాన్న ఆస్తిలో మేము అందరము వాటాదారులమే. మా నాన్న డెత్ సర్టిఫికెట్ పాల వెంకట్ పేరు మీద ఇంటి నెంబర్ 4-1-6 అని వ్రాసి ఉన్నది మేము కోయ జాతికి చెందిన వారము మా నాన్న కుంజ వెంకట్. అధికారులు ఏ విధంగా పాల వెంకట పేరు మీద డెత్ సర్టిఫికెట్ ఇచ్చినారు అర్థం కాని పరిస్థితి ఉన్నది. తప్పుడు వీలునామా సృష్టించి 4-1-6 అనే ఇంటి నెంబరు వీలునామాలో సృష్టించి గోపికృష్ణ పేరుమీద మార్చడం జరిగింది. మా ఇంటి నెంబర్ 4- 1-5 అని తెలియజేయుచున్నాను. 4-1-6 అదే ఇంటి నెంబర్ మా ఇంటి పడమర జానీ ది. దొంగ పత్రాలతో అధికారులతో కుమ్మక్కై మా ఇంటిని గోపికృష్ణ స్వాధీనం చేసుకున్నాడు. దొంగ పత్రాలలో పాల గోపికృష్ణ అని సృష్టించినారు వాస్తవానికి కుంజ గోపికృష్ణ ఆధార్ కార్డులో రేషన్ కార్డులో ఓటు కార్డులో కూడా కుంజ గోపి అని ఉన్నది .మీ నుండి మేము కోరేది తప్పుడు పత్రాలు సృష్టించి డబ్బులకు అమ్ముడుపోయి గోపి కృష్ణ పేరు మీద ఉన్న ఇంటిని క్యాన్సిల్ చేయవలసిందిగా కోరుచున్నాము. గోపికృష్ణ ఆధార్ కార్డు రేషన్ కార్డు పరిశీలిస్తే కానీ నిజాలు వెలుగులోకి వస్తాయని..మా ఇంటి స్థలంలో షాపింగ్ కట్టినారు ఆ షాపును కాలి చేపించి మాకు న్యాయం చేయగలరు. ఇటువంటి దొంగ పత్రాలు సృష్టించి కలెక్టర్ నీ సైతం తప్పుదోవ పట్టించిన విద్యానగర్ పంచాయతీ సెక్రటరీ మండల అధికారి పై చర్యలు తీసుకొని మరల ఇటువంటి పునరావృత్తం కాకుండా వీరిపై చర్యలు తీసుకొని ప్రభుత్వంపై ప్రభుత్వ అధికారులపై విశ్వాసాన్ని పెంచవలసిందిగా కోరుచున్నాము. తప్పుడు పత్రాలు సృష్టించి కోర్టులో కేసు గెలిచి ఉంటే 4-1-6 అనే ఇంటి నెంబర్ గల ఇల్లు గోపి కృష్ణదే అయితే అతనికి ఇచ్చేయండి కానీ మా ఇంటి నెంబర్ 4-1-5 అనగా కుంజా వెంకట్ పేరు మీద ఉన్నది మా నాన్నది కావున మా స్థలంలో నిర్మించిన ఎస్ కే టి వారి సాయి విభా జువెలరీస్ షాపింగ్ కాంప్లెక్స్ ను తొలగించి మా స్థలాన్ని మాకు ఇప్పించగలరని కోరుచున్నాము.

# ఉద్యోగులు సమయపాలన పాటించాలి

**-మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే -బిఎల్ఆర్**



తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి:

మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయాన్ని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి - బిఎల్ఆర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఉద్యోగులతో సమావేశం ఏర్పాటు చేసి ఉద్యోగులు సమయపాలన పాటించని,లేదంటే ఉద్యోగులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్, ఉద్యోగులతో మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయంలో రేపటి నుంచి బయోమెట్రిక్ సిస్టమ్ పెట్టీ ప్రతిఒక్కరి అటెండెన్స్ క్లియర్ గా ఉండాలన్నారు. మున్సిపల్ ఉద్యోగులు అందరూ ఒక డ్రస్ కోడ్ మెయింటైన్ చేస్తూ ఆఫీసు కి వచ్చే ప్రజలతో స్నేహపూర్వకంగా వారి సమస్యలు తెలుసుకొవాలన్నారు. రాబోయే ఆగస్టు15 ,78వ స్వాతంత్ర దినోత్సవం వరకు మిర్యాలగూడ పట్టణంలో పరిశుభ్రతతో పాటు మున్సిపల్ ఆఫీసు లో కూడా మార్పులు ప్రజలు గ్రహించాలి. అంటే అంత బాధ్యతగా ప్రతిఒక్కరూ పనిచేయాలని సూచించారు. సమయపాలన లేకపోయిన ప్రజలు సమస్యల పట్ల సక్రమంగా స్పందించకపోయిన తక్షణమే కలెక్టర్ కి ఫిర్యాదు చేసి ఇక్కడి నుంచి బదిలీ చేయడం జరుగుతుందని హెచ్చరించారు .

# ఉపాధి హామీ చట్టం నిర్వీర్యానికి బిజెపి కుట్ర

**- వ్యా' కా" స జిల్లా అధ్యక్షులు గ్యానం వాసు.**



తరంగాలు ప్రతినిధి/ వెంకటాపురం :-

ఉపాధి హామీ చట్టం నిర్విర్యానికి బిజెపి ప్రభుత్వం కుట్ర పండుతుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గ్యానం వాసు ఎద్దేవా చేశారు. రెండు నెలలుగా ఉపాధి హామీ పథకంలో పనిచేసిన కూలీలకు సొమ్ములు చెల్లించకపోవడంతో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలు సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గ్యానం వాసు మాట్లాడారు. ఏప్రిల్. మే నెలలో ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేసిన 6, 501 మంది కార్మికులకు రెండు నెలలైనా వారికి చెల్లించాల్సిన సుమారు రూ. మూడు కోట్ల కూలీసొమ్ములు చెల్లించడంలో జాప్యం చేస్తున్నారన్నారు. పనులు చేసి ఎనిమిది వారాలు గడుస్తున్నా వారికి నేటికీ పే స్లిప్పులు ఇవ్వకపోవడంతో పనులు చేసి రెండు నెలలు గడుస్తున్నా వారికి ఎంత కూలీల సొమ్ములు వచ్చాయో తెలియని అయోమయ పరిస్థితి దాపురించిందన్నారు. తీవ్రమైన ఎండలో అరకోరా వసతుల మధ్య కూలీ పనులు చేసిన కార్మికుల కు కూలీ చెల్లింపు లు చేయడంతో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. వెంటనే కూలీ సొమ్ములు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధి పనులు చేసిన కుటుంబాలకు సొమ్ములు చెల్లించే వరకు ఆందోళన చేస్తామని హెచ్చరించారు. వారం రోజుల్లో పే స్లిప్పులు అందజేస్తామని ఏ పి ఓ హామీని ఇచ్చారు. 2 వారాల్లో కూలీ పని చేసిన కూలిలకు వేతనం అందేలా ఉన్నతాధికారుకారుల దృష్టి కి దృష్టికి తీసుకుని వెళ్లి చర్యలు తీసుకోవడం జరుగుతుందని హామీనిచ్చారు. ఈ ఆందోళనలో ఉపాధ్యక్షుడు కుమ్మరి శ్రీను,రైతు సంగం జిల్లా నాయకులు ఆదినారాయణ, హర్షవర్ధన్, సావిత్రి,విజయ్ అనిల్,నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

తరంగాలు /సంగెం



మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్: వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పాల్గొని వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం పండ్లు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సొల్లేటి మాధవరెడ్డి, అధికార ప్రతినిధి జనగాం రమేష్, మాజీ ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్, మండల యూత్ అధ్యక్షుడు ఆగపాటి రాజు, మహిళా అధ్యక్షురాలు సంధ్య, కిసాన్ సెల్ అధ్యక్షులు అచ్చ నాగరాజు, మండల నాయకులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదులపై దాడులు హేయనీయం

తరంగాలు న్యూస్ తొర్రూరు

ఇటీవల వరంగల్ లో న్యాయవాది వినయ్ కుమార్ పై అదేవిధంగా భద్రాచలంలో అడ్వకేట్ కృష్ణప్రసాద్ ల పై పోలీసుల దాడి మరియు వారు ప్రదర్శించిన తీరును ఖండిస్తూ ఈరోజు తొర్రూర్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు తమ కోర్టు విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు...అసోసియేషన్ బాధ్యులు మాట్లాడుతూ ఇటీవల న్యాయవాదులపై కక్షి దారులు,పోలీసుల దాడులు పెట్రేగిపోతున్నాయనీ, భాదింపబడే వారి పక్షాన అహర్నిశలూ పోరాటం చేస్తున్న న్యాయవాదులపై ఇలాంటి దాడులు జరగడం ప్రజాస్వామ్య వ్యవస్థలో మంచి పరిణామం కాదని పేర్కొని, వీటిని అరికట్టాలంటే న్యాయవాదుల రక్షణ



చట్టాన్ని ప్రవేశ పెట్టాలనీ, ఇప్పటివరకు జరిగిన సంఘటనలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలనీ, ప్రభుత్వాలను డిమాండ్ చేసారు... ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు, కలువకొలను ప్రవీణ్ రాజు, జనరల్ సెక్రటరీ ఆర్కే ఘనపురం, ఉపాధ్యక్షులు అలువాల శ్రీశైలం, ట్రెసరర్ సైదులు, స్పోర్ట్స్ కల్చరల్ సెక్రటరీ నాగరాజు మాదగాని న్యాయవాదులు ప్రేమ్ చందర్,బండపల్లి వెంకన్న, వల్లపు మహేష్, అజయ్ కుమార్,పొడకంటి యాకాంబ్రం, వల్లపు మధుసూదన్, రఘురాంరెడ్డి,వెంకటరత్నం, వల్లపు అయిలోని,బొల్లం వెంకటేష్, మైలపాక అశోక్, నగేష్ దరావత్, లింగాల శ్రీను,జెల్ల భాస్కర్, గంపల ప్రవీణ్ తదితరులు పాల్గొని నినాదాలు చేశారు...

## జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలని తహసీల్దార్ కు వినతి పత్రం

### -పినపాక సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ సభ్యులు

**పినపాక /తరంగాలు**

పినపాక మండల పరిధిలో ఎన్నో సంవత్సరాలుగా పాత్రికేయ వృత్తిని కొనసాగిస్తూ, ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో సఫలీకృతమైన సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని పినపాక తహసీల్దార్ సూర్యనారాయణకు వినతి పత్రం సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పినపాక మండలంలోని మొట్టమొదటిసారి రిజిస్ట్రేషన్ కలిగిన ఏకైక ప్రెస్ క్లబ్ (64/2022) సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ అని తెలిపారు. నిత్యం ప్రజలలోనే ఉంటూ తమ కర్తవ్యం బాధ్యతలను నెరవేరుస్తున్నామని తెలిపారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు తమకు ఇంటి స్థలాలు కేటాయించాలని పినపాక తహసీల్దార్ సూర్యనారాయణ కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిట్ట వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు గోడిశాల యోగి, ప్రధాన కార్యదర్శి తోకల శంకర్, ట్రెజరర్ యాకన్న, గౌరవ అధ్యక్షులు కొంపెల్లి సంతోష్, కొంపెల్లి నాగేష్, దిలీప్, గుమాస్ వెంకటేశ్వర్లు, దొడ్డ శ్రీనివాస్,రాజ్ కుమార్ మొదలైన వారు పాల్గొన్నారు

## ఎన్ఎస్పి సీతారామ ప్రాజెక్ట్ లింక్ కెనాల్ తనిఖీ చేసిన మంత్రి తుమ్మల



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**

సీతారామ, ఎన్ఎస్పి ప్రాజెక్టుల లింక్ కెనాల్ పనుల పురోగతిని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి ఏన్కూరు మండలం హిమాంనగర్ వద్ద క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతుల సహకారంతో ఎర్త్ వర్క్స్ పూర్తయినట్లు, స్ట్రక్చర్ ల పనులు పురోగతిలో ఉన్నట్లు మంత్రి తెలిపారు. సుమారు 70 కోట్ల ఖర్చుతో లక్షన్నర ఎకరాలకు సాగునీరు అందించే ప్రాజెక్టని తెలిపారు. భూములు కోల్పోతున్న రైతులు బాధ పడకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. భూములకు నష్ట పరిహారం అందజేయడం త్వరితగతిన చేయాలన్నారు. భూసేకరణ క్రింద కోల్పోయిన భూమి కాకుండా, దాని ప్రభావంతో వ్యవసాయానికి ఉపయోగం లేని భూములు ఉంటే, అట్టి రైతులకు న్యాయం చేయాలన్నారు. భూ సేకరణ సమస్యలుంటే వెంటనే జిల్లా కలెక్టర్ దృష్టికి తేవాలన్నారు. పనులు ఆగకూడదని, లేబర్, మెషినరీ పెంచి అనుకున్న సమయానికి పూర్తి అయ్యేలా అన్ని చర్యలు చేపట్టాలని అన్నారు. యుద్ధప్రాతిపదికన పనులు కొనసాగించి, నెలాఖరుకు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా నీటిపారుదల సిఇ శ్రీనివాస రెడ్డి, ఎస్ఇ శ్రీనివాస రెడ్డి, ఇఇ అర్జున్, డిఇ చంద్రశేఖర్, జెఇ సాగర్, ఏన్కూరు మండల తహశీల్దార్ శేషగిరిరావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళిక బద్ధమైన చర్యలు చేపట్టాలి

### -రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**

జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధ చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం మంత్రి కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో సమావేశమయ్యారు. జిల్లాలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరాలో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. నగరాల్లో త్రాగునీటి కొరత తలెత్తకుండా చూడాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి, ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణ పకడ్బందీగా చేయాలన్నారు. యువతకు మత్తు పదార్థాలు అందించే ముఠాలను గుర్తించి కఠిన చర్యలు చేపట్టాలని మంత్రి తెలిపారు. కలెక్టరేట్ కు వచ్చిన మంత్రికి సమస్యల పరిష్కారం కోసం ప్రజలు అర్జీలు సమర్పించారు. ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన మంత్రి, వాటిని కలెక్టర్ కు అందజేస్తూ, త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు.

# దళిత ఎస్ ఐ ఆత్మహత్య పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కెవిపిఎస్ నిరసన

**-పోలీసు శాఖలో కులవివక్షపై సీఎం స్పందించాలి**
**-ఎస్ ఐ కుటుంబానికి న్యాయం చేయాలి**
**- రెముడాల పరశురాములు కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ చట్టాలు అమలు చేసే స్థానాల్లో ఉన్న పోలీసు శాఖలో కుల వివక్ష వేధింపులు ఉండటం వల్లే దళిత ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకుని మరణించాడని ఈ ఘటనపై ముఖ్యమంత్రి స్పందించాలని, సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని రెముడాల పరశురాములు కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు సోమవారం దళిత ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్యపై కెవిపిఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలిపారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెముడాల పరశురాములు మాట్లాడుతూ అశ్వరావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ 25 రోజుల కిందటనే తను ఎదుర్కొన్న వివక్ష వేధింపులపై జిల్లా ఎస్పీకి లిఖిత పూర్వకంగా పిర్యాదు చేసిన ఫలితం కుల వివక్ష వేధింపులను వివరించాడని పోలీసు ఉన్నతాధికారులు సరైన సమయంలో స్పందించకపోవడం వల్లే దళిత ఎస్సై ఆత్మహత్య చేసుకున్నాడని చెప్పారు సీఐ జితేందర్ రెడ్డి కానిస్టేబుళ్లు కొందరు వేధించిన తీరు వల్లే మనస్తాపానికి లోనయ్యి ఆత్మహత్య చేసుకున్నాడని చెప్పారు. ఈ సంఘటన పై సీఎం రేవంత్ రెడ్డి స్పందించాలన్నారు పోలీసు శాఖలో జరుగుతున్న కుల వివక్ష వేధింపులపై ప్రక్షాళన చేపట్టాలని డిమాండ్ చేశారు. చట్టాలు అమలు చేసే స్థానాల్లో ఉన్న పోలీసుల శాఖలో ఈ వివక్ష కొనసాగితే గ్రామ సీమల్లో సాధారణ దళితుల పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో రోజురోజుకీ దళితుల పైన దాడులు దౌర్జన్యాలు పెరుగుతున్నాయని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయడంలో రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులు ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ఆయన చెప్పారు. ఈ ఘటనపై సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోడైరెక్క మల్లయ్య,రాధికా,జిల్లా కమిటీ సభ్యులు దైద దేవయ్య,బొంగరాల వెంకటయ్య, బొల్లెంపల్లి రవి మంద సైదులు, ఈదయ్య తదితరులు పాల్గొన్నారు


## జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలని తహసీల్దార్ కు వినతి పత్రం

### -పినపాక సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ సభ్యులు





**పినపాక /తరంగాలు**

పినపాక మండల పరిధిలో ఎన్నో సంవత్సరాలుగా పాత్రికేయ వృత్తిని కొనసాగిస్తూ, ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో సఫలీకృతమైన సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని పినపాక తహసీల్దార్ సూర్యనారాయణకు వినతి పత్రం సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పినపాక మండలంలోని మొట్టమొదటిసారి రిజిస్ట్రేషన్ కలిగిన ఏకైక ప్రెస్ క్లబ్ (64/2022) సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ అని తెలిపారు. నిత్యం ప్రజలలోనే ఉంటూ తమ కర్తవ్యం బాధ్యతలను నెరవేరుస్తున్నామని తెలిపారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు తమకు ఇంటి స్థలాలు కేటాయించాలని పినపాక తహసీల్దార్ సూర్యనారాయణ కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిట్ట వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు గోడిశాల యోగి, ప్రధాన కార్యదర్శి తోకల శంకర్, ట్రెజరర్ యాకన్న, గౌరవ అధ్యక్షులు కొంపెల్లి సంతోష్, కొంపెల్లి నాగేష్, దిలీప్, గుమాస్ వెంకటేశ్వర్లు, దొడ్డ శ్రీనివాస్,రాజ్ కుమార్ మొదలైన వారు పాల్గొన్నారు


## షి - టీం మిర్యాలగూడ విద్యార్థుల అవగాహన కార్యక్రమం



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ హౌజింగ్ బోర్డు లోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ ఆవరణ లో మిర్యాలగూడ షి టీం ఆధ్వర్యం లో బాల బాలికలకు మారిన చట్టాల పట్ల , విద్యార్థుల కర్తవ్యం పట్ల అవగాహన కార్యక్రమం గావించారు. ఇందులో స్థానిక షి టీం ఏఎస్ఐ సబిత ముఖ్య అతిథి గా పాల్గొని పిల్లలకు ప్రస్తుతం మారిన చట్టాల పట్ల, వాటిని ఉల్లంఘిస్తే ఎదుర్కొనే పర్యవసానాల పట్ల బాగా అవగాహన ను ఏర్పరిచారు. ప్రస్తుతం మైనర్లు చెయ్యకూడని పనులు, వాటి వలన వారి తల్లి దండ్రులు చట్ట ప్రకారం పడే కష్టాలను వివరంగా వివరించారు. ఎక్కడైనా అసాంఘిక చర్యలు, ప్రమాదాలు, ఆడపిల్లలను అవమానించిన, వారి స్వేచ్ఛకు భంగం కలిగించిన వారి పట్ల కొత్త చట్టం ప్రకారం తీవ్ర కఠిన శిక్షలు పడతాయని వివరించారు. తప్పు చేసిన పిల్లలే కాకుండా, మైనర్లు అయినందుకు, వారి తల్లి దండ్రులు కూడా శిక్షార్హులు అవుతారని విశదంగా వివరించారు. జూలై 1వ తేది నుండి భారత ప్రభుత్వం భారత శిక్షస్మృతిని సరలీకరించి శిక్షలు త్వరగా పడేలా మార్పు చేశారని తెలిపారు. 100 నెంబర్ కాల్ చేసినప్పుడు సంఘటన జరిగిన ప్రదేశం, జిల్లా, రాష్ట్రం పేరు ను వివరంగా చెప్పితే పోలీసు యంత్రాంగం వెంటనే స్పందించి నష్ట నివారణ చర్యలు చేపట్టి, ప్రజలను కాపాడే విధంగా ఉంటది. ముఖ్యంగా 8నుండి 10వ, తరగతి పిల్లలు ఇంటి నుండి బడికి, బడి నుండి ఇంటికి వచ్చే టప్పుడు, పోయేటప్పుడు చానా జాగ్రత్తగా ఉండాలి అని చెప్పారు. ఈ కార్యక్రమానికి స్కూల్ ప్రిన్సిపాల్ కె. కె. జయరాజన్, అధ్యక్షత వహిస్తూ, ప్రస్తుతం వ్యవస్థ లో అపాయం పొంచి ఉన్న దశలో ఇటువంటి కార్యక్రమం పిల్లల్లో అవగాహన, పోలీస్ వ్యవస్థ పట్ల నమ్మకం పెరుగుతుందని, ఆత్మ రక్షణను ఎలా చేసుకోవాలో కూడా తెలుస్తుందని అన్నారు. ఈ కార్య క్రమంలో స్కూల్ హెడ్ మాస్టర్ టి.సుజయ్ కుమార్, డైరెక్టర్ శ్రీమతి జిన్సి జయరాజన్ పాల్గొన్నారు. తదితర సిబ్బంది కూడా ఈ కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేశారు. విద్యార్థులు, వారి తల్లి దండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ అమలుచేయాలని తహసిల్దార్ కు వినతి పత్రం అందజేత

**-కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కొత్త రామచందర్ యాదవ్ ఆధ్వర్యంలో.**



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో సోమవారం మండల కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతుల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని మండల తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ సి ఎన్ రెడ్డి భువనగిరి పార్లమెంట్ కన్వీనర్ బంధారపు లింగస్వామి కిసాన్ మోర్చా అధ్యక్షుడు కొత్త రామచందర్ యాదవ్ అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు అయినా ఇంతవరకు రైతులకు రెండు లక్షల రూపాయలురుణమాఫీ నీ అమలు చేయలేదని ఆయనఅన్నారు.రైతుల రుణమాఫీతో పాటు రైతుబంధు రైతు బీమాను అమలు చేయాలని అదేవిధంగా కౌలు రైతుకి ఇచ్చిన హామీని భేశరథిగా అమలు చేయాలని ఆయన అన్నారు.రైతు కూలీలకు రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన సంవత్సరానికి 12 వేల రూపాయలను ఇవ్వాలని తెలంగాణ రాష్ట్రంలోప్రధానమంత్రి పంట బీమా యోజన అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు బందారపు రాములు,మంద నరసింహ,పబ్బు వెంకటేశం,కట్ట దానయ్య,పెరికే వెంకటేశం, గొలనుకొండ ప్రభాకర్ ఆవుల బిక్షం సింగనబోయిన కృష్ణ సోలిపురం జనార్ధన్ రెడ్డి బొడిగే ఆనంద్ బుంగమట్ల బుచ్చయ్య, అంతటి పాండు, బాలగోని మహేందర్, శివ పబ్బు,రమేష్, మైలారం బీరప్ప, సోలిపురం వేణు రెడ్డి, కొత్త అంజయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# రాజశేఖర్ రెడ్డి సేవలు మరువలేనివి

**- రెడ్డీస్ సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు.**



పినపాక /తరంగాలు

మణుగూరులోని రెడ్డీస్ సమాఖ్య ఆధ్వర్యంలో దివంగత నేత రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకను సంఘం అధ్యక్షుడు నాసిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్డీస్ సమాఖ్య గౌరవ సలహాదారుడు సామా శ్రీనివాస్ రెడ్డి కేక్ కట్ చేసి రాజశేఖర్ రెడ్డి సేవలను కొనియాడారు. పేద ప్రజల కోసం రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు ప్రజలు ఎన్నటికీ మర్చిపోలేనివన్నారు. విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్, పేద ప్రజలకు ఆరోగ్యశ్రీ, 108, 104 సేవలను ప్రారంభించి, 3వేల కిలోమీటర్ల పాదయాత్ర చేసి ప్రతి ఒక్కరినీ కలిసి కష్ట సుఖాలు తెలుసుకుని పార్టీని గెలిపించి కాపాడిన మహోన్నత వ్యక్తి వైఎస్ఆర్ అన్నారు. రైతు రుణ మాఫీ చేసి ప్రజల గుండెల్లో పదిలమైన స్థానం సాధించారన్నారు. ఆనాడు ముఖ్యమంత్రిగా కీర్తిశేషులు వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను నేటి ప్రభుత్వాలు కూడా కొనసాగించడం ఆయన ముందు చూపుకు నీదర్శనం అన్నారు. నమ్ముకున్న పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు పదవులు ఇచ్చి రాజకీయ భవిష్యత్తు ఇచ్చిన ఘనత ఆయనది అన్నారు. అనేక బృహత్తర కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి దిగ్విజయంగా కొనసాగించిన గొప్ప నాయకుడు రాజశేఖర్ రెడ్డి అన్నారు. అనంతరం రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రెడ్డీస్ సంక్షేమ సంఘం నాయకులు, సానికొమ్ము వెంకటేశ్వర రెడ్డి, ఆలేటి అశోక్ రెడ్డి, సరెడ్డి రాఘవ రెడ్డి, గాయం అవినాష్ రెడ్డి, శ్యామల అశోక్, బంక్ శ్రీను, సత్యనారాయణ రెడ్డి, కొండారెడ్డి, మౌనిక వెంకటరెడ్డి, సురేందర్ రెడ్డి, శ్యామల రామిరెడ్డి, సారంపల్లి రాంరెడ్డి, టెలిఫోన్ రాంరెడ్డి, శంకర్ రెడ్డి, కోమరెల్లి నర్సిరెడ్డి, చామల ఆదినారాయణ రెడ్డి, దేవిరెడ్డి ఆదిరెడ్డి, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ను కలిసి గిరిజన నేతలు

**-సమస్యలను వివరించిన గిరిజన సంఘాలు**
**-ఆశ్రమ పాఠశాలలో పర్మినెంట్ టీచర్ పోస్టులు భర్తీ చేయాలి**
**-జిసిసి నుంచి సరఫరా చేస్తున్న కల్తీ సరుకులను అరికట్టాలి**
**-కారేపల్లి పీ హెచ్ సి ని 50పడకల ఆసుపత్రిగా మార్చాలి**



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:

తెలంగాణ గిరిజన సంఘం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ను కలిసి జిల్లాలో గిరిజనులు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలను జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా నాయకులు బానోతు బన్శిలాల్ నాయక్, భూక్యా శ్రీనివాస్ నాయక్ వివరించి, వినతి పత్రం అందించారు. గిరిజన ఆశ్రమ పాఠశాల సమస్యలను పరిష్కరించాలనీ,జిల్లాలో ఉన్న ఆశ్రమ పాఠశాలలో పర్మినెంట్ ఉపాధ్యాయ పోస్టులు లేక విద్యార్థుల అవస్థలు పడుతున్నారని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ పోస్టులను నియమించాలని కోరారు. ఆశ్రమ పాఠశాలలకు కంప్యూటర్లు ఇచ్చారు కానీ కోచింగ్ ఇచ్చే ఉపాధ్యాయులను నియమించలేదని వెంటనే నియమించాలని, అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. జిసిసి నుంచి సరఫరా చేస్తున్న సరుకులు నాసిరకంగా ఉన్నాయని, కారం, చింతపండు, పురుగులతో ఉన్న బియ్యం స్వయానా కలెక్టర్ చూపించారు. ఆశ్రమ పాఠశాలలో మెనూ పెంచి అమలు అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.ఖమ్మంలో ఐటిడిఏ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి.జిల్లాలో నాలుగు లక్షల మంది గిరిజనులు ఉన్నారని, వారి అభివృద్ధి, సంక్షేమ, ఉపాధి కొరకు జిల్లా కేంద్రంలో ఐటీడీఏను స్థాపించాలని, భద్రాచలం లో ఉన్న ఐటీడీఏ చాలా దూరంగా ఉందని ఈ ప్రాంత ప్రజలకు ఎలాంటి సంక్షేమ ఉపాధి అందటం లేదని తెలిపారు.కారేపల్లి లో 50 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలి.80 వేల జనాభా గలిగిన 140 గ్రామాలు ఉన్న కారేపల్లి ఏజెన్సీ మండల ప్రజలకు వైద్యం అందుబాటులో తీసుకురావడం కోసం వెంటనే అక్కడి ప్రాథమిక వైద్యశాలను కమ్యూనిటీ హెల్త్ సెంటర్( సి యచ్, సి )గా మార్చి 50 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు.బెస్ట్ అవైలబుల్ స్కీమ్ సీటు పెంచాలి.గిరిజన పేద విద్యార్థులు ప్రైవేట్ స్కూల్లో చదివేందుకు బెస్ట్ అవైలబుల్ స్కీమ్ పథకం కింద జిల్లాకు కనీసం సంవత్సరానికి 300 సీట్లు కేటాయించి ప్రతి విద్యార్థికి సంవత్సరానికి 80 వేల రూపాయలు స్కాలర్షిప్ ఇవ్వాలని కోరారు.ఖమ్మంలో ఉన్న లంబాడి దాడి గిరిజనుల స్మశాన వాటిక రక్షణ కల్పించి ప్రహరీ గోడ నిర్మించాలని,స్మశాన వాటికలో ఉన్న చెత్తాచెదారం తొలగించేందుకు చర్యలు చేపట్టాలని గిరిజన సంఘం నేతలు కలెక్టర్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వెంటనే గిరిజన సంక్షేమ శాఖ అధికారులతో సమావేశపరిచి ఆశ్రమ పాఠశాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ఐటిడిఏ ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వానికి దృష్టికి తీసుకెళ్తానని, 50 పడగల ఆసుపత్రి ఏర్పాటుకు చర్యలు చర్యలు చేపడతామని, స్మశాన వాటిక రక్షణ కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు అనంతరం కలెక్టర్ గారికి గిరిజన సంఘ నేతలు సన్మానం చేశారు. వినతి పత్రం అందించిన వారిలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా నాయకులు భూక్యా శ్రీనివాస్ నాయక్, బానోతు బన్సలాల్ నాయక్, బానోతు హరిచంద్, దుంగురోత్ శంకర్ నాయక్, బిక్షం నాయక్, సైదులు, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన ఎంపీపీకి మెమొంటో అందజేసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు




తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణంలో సోమవారం మాజీ ముఖ్యమంత్రి స్వర్గయ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. అదేవిధంగా పదవి విరమణ పొందిన ఎంపీపీ నూతి రమేష్ కి జిల్లా నాయకులు పాలకూర్ల వెంకటేశం అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐదు సంవత్సరాలుగా ప్రజలకుఅందుబాటులో ఉండి సేవలు అందించిన ఎంపీపీ నూతి రమేష్ రాజ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా రానున్న కాలంలో ఉన్నత పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి,పట్టణ అధ్యక్షులు కనకాల కిష్టయ్య,మాజీ సర్పంచ్ పబ్బు ఉపేందర్ బోస్ కాసులవెంకటేష్,యుగంధర్ రెడ్డి,బోళ్ల శ్రీనివాస్,ఎమ్మె లింగస్వామి,బత్తిని లింగయ్య,గంజి నారాయణఅయిటిపాముల రవి, శ్రీనివాస్,అప్పిశెట్టి నరేందర్,కాటం గణేష్, రాచమల్ల తిరుపతి, బాబు,తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన బిల్లులు విడుదల చేయాలి

**-ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహయ కార్యదర్శి దామెర కిరణ్**





తరంగాలు న్యూస్/ మహబూబాబాద్

పెండింగ్ లో ఉన్న మధ్యాహ్నం భోజన బిల్లులను విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహయ కార్యదర్శి దామెర కిరణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మహ-బాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలుర పాఠశాలను సందర్శించి, అనంతరం వారితో కలిసి భోజనం చేసారు..... ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ ..దాదాపు రాష్ట్రంలో 9 నెలలా నుండి బిల్లు లు విడిదల కాకపోవడం వలన విద్యార్థులకు సరైన భోజనం అందడం లేదు అన్నారు..తెలంగాణ రాష్ట్రంలో నాణ్యమైన భోజనం పెట్టె పరిస్థితి లేదు అన్నారు..కాంగ్రెస్ ప్రభుత్వం మంచి చెస్తాదని గెలిపించిన ,విద్యార్థులకు ఏమాత్రం న్యాయం జరగడం లేదు అన్నారు.. ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్టణ మధు మాట్లాడుతూ... మన ఊరు -మన బడి పథకం కింద పనులు మంజూరు ఐన దానిని పూర్తి చేయడం లేదు అన్నారు...కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ,పనుల పట్ల శ్రద్ధగా ఉండడం లేదు అన్నారు.. కాంట్రాక్టర్ మీద చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గుగులోత్ సూర్య ప్రకాశ్,గందసిరి జ్యోతి బసు,సింహాద్రి ,రాజేష్ పాల్గొన్నారు

## విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

**-SFI మిర్యాలగూడ డివిజన్ కమిటీ**



తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులు ఈనెల 13,14,15 తేదీలలో నకిరేకల్ పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్న తరగతులను జయప్రదం చేయాలని స్థానిక విజేత డిగ్రీ కాలేజీలో కాలేజీ కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేయడం జరిగింది అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ బాలకృష్ణ మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతులు సమాజ మార్పు కొరకు ఉపయోగపడతాయన్నారు ఎస్ఎఫ్ఐ చదువుతూ పోరాడు చదువుకై పోరాడమని నినాదంతో విద్యారంగ సమస్యల పట్ల సమాజంలో ఉన్న సమస్యల పట్ల అధ్యయనం చేసుకుంటూ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు ఎస్ఎఫ్ఐ నిర్వహించే ఈ శిక్షణా తరగతులు విజయంతం కావాలని కోరారు ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జగన్ సైదా నాయక్ మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతులో జిల్లావ్యాప్తంగా 200 విద్యార్థి ప్రతినిధులు పాల్గొంటారని అన్నారు ఈ తరగతులు విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలపై భవిష్యత్తు ఉద్యమాలకు కార్యచరణ రూపొందిస్తారన్నారు రాష్ట్ర ప్రభుత్వం గతంలో బకాయిలో ఉన్న ఎనిమిది వేల కోట్ల స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ను తక్షణమే విడుదల చేయాలని కోరారు లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ మండల అధ్యక్షుడు మణి టౌన్ నాయకులు అనిల్ సిపాయి, కిరణ్, వెంకటేష్, కార్తీక్, కవిత, కావ్య, ప్రసన్న, మురళీ, నవ్య ,తదితరులు పాల్గొన్నారు

## నిరుద్యోగ యువకులకు స్వయం ఉపాధి కొరకు సబ్సిడీతో కూడిన రుణాలు ఇవ్వాలి

**-డివైఎఫ్ఐ**



తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువకులకు స్వయం ఉపాధి పొందేందుకు సబ్సిడీతో కూడిన రుణాలు ఇవ్వాలి అని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్,జిల్లా ఉపాధ్యక్షులు కవిడే సురేష్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోనిగోకారం,జాలుకాలువ గ్రామాలలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో యూత్ సర్వే నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల వాగ్దానల్లో భాగంగా అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం కానీ,నేటి కాంగ్రెస్ ప్రభుత్వం గాని యువకులకు అనేక హామీలు ఇచ్చినప్పటికి ఏ ఒక్కటి అమలు చేయకుండా నిరుద్యోగులను మోసం చేస్తూ ఎన్నికల్లో పావులుగా వాడుకుంటున్నారని అన్నారు.నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలుకల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలుతీసుకోకుండా నిర్లక్ష్యం వహించడం సరైంది కాదని కనీసం వారు స్వయం ఉపాధి కొరకు చిన్న చిన్న వ్యాపారం చేసుకోవడం కోసమైనా ప్రభుత్వంప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అలా చేయకపోవడం వలన యువకులు పెడ దొరిఋలుపడుతూన్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో అనేక ప్రాంతాల్లో కెమికల్, ఇతర పరిశ్రమలు ఉన్నపటికీ స్థానిక యువకులకు ఉద్యోగాలుకల్పించకుండా ఇతర రాష్ట్రాల వారినిపెట్టుకుంటున్నారని అందువల్ల కాలుష్యం ఏమో ఈ ప్రాంతప్రజలుఅనుభవించాల్సి వస్తుంది స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని, డిగ్రీ,పీజీలు చదివిన అనేక మంది యువకులు మెకానిక్, వ్యవసాయ పనులు, చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు ధ్యానబోయిన యాదగిరి,దేశపాక బాబు,రవి, జరుగుమల్ల శ్రీకాంత్, ఆకుల రాజు,రాపోలు నవీన్,ఆనగంటి గణేష్,చెర్క బాలరాజు,శనిగారపు పరమేష్,ఐతర్జు వెంకటేష్,కొరగోని రాజు,నల్లగంటి మల్లేష్,భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఎస్ఐకి యాకన్నను ఘనంగా సన్మానించిన విలేకరులు



తరంగాలు ,ఆలేరు ఆర్సీ :

యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సోమవారం రోజు బదిలీపై వెళ్తున్న ఎస్ఐ యాకన్నకు పోలీస్ స్టేషన్ లో ఘనంగా సన్మానం చేసిన గుండాల మండల విలేకరులు. రెండు సంవత్సరాల పాటు విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న ఎస్సై యాకన్నను మండల విలేకరులు సోమవారం సన్మానం నిర్వహించారు .ఈసందర్భంగా ఆయనను టిజేయు మండల అధ్యక్షులు సురారపు నరేష్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సిరిపురం దశరథ, సూర్య పత్రిక విలేకరి దాసగాని చంద్రయ్య, వుదయం విలేకరి హరికృష్ణ, శాలువాతో సన్మానించి సత్కరించారు. అదేవిధంగా వివిధ గ్రామాల నాయకులు శాలువలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా రెండు సంవత్సరాల పాటు గుండాల మండల ప్రజలకు ఆయన చేసిన సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గుండాల మండలం పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# విశ్రాంత ఆర్మీ జవాను అంబోజు ఆంజనేయులుని సన్మానించిన మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం లింగరాజుపల్లి గ్రామానికి చెందిన ఆంబోజు ఆంజనేయులు ఆర్మీలో గత కొన్ని సంవత్సరాలుగా సేవలందిస్తూ రిటైర్మెంట్ తీసుకొని బిజెపిలో చేరి ఆత్మకూరు(ఎం) మండల కిసాన్ మోర్చ అధ్యక్షులు అయిన సందర్భంగా ఆంజనేయులుని భువనగిరిలోని బిజెపి కార్యాలయంలో సోమవారం రోజు సన్మానం చేసిన బూర నర్సయ్య గౌడ్. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కాశీనాథ్ ,రాష్ట్ర నాయకులు దాసరి మల్లేష్ ,కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు పక్కిరు రాజేందర్ రెడ్డి ,జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల శేఖర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రామ్ రెడ్డి, తదితరుకు పాల్గొన్నారు.

# ఆత్మకూరు(ఎం)ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన కృష్ణయ్య




**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన కృష్ణయ్య. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. అలాగే మండల కేంద్రంలో మరియు మండల పరిసరాల ప్రాంత గ్రామాలలో ఎవరైనా అపరిచిత వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి,సైబర్ నేరాలకు గురి కాకుండా జాగ్రత్తగా ఉండాలి, వాహనదారులు మైనర్లకు వెహికిల్స్ ఇచ్చి రోడ్ల మీదికి పంపిస్తే బైకు యజమానిపై చర్యలు తప్పవు, ముఖ్యంగా యువత గంజాయికి బానిస కావద్దని నేర ప్రవృత్తి కలిగిన వ్యక్తులకు దూరంగా ఉండాలి అని యువతను కోరారు. ప్రతి ఒక్కరూ పోలీస్ సిబ్బందికి సహకరించాలి. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సైదులు,యాకూబ్,నరేందర్, హుస్సేన్,శీను,రామచందర్,లక్ష్మణ్, ఆంజనేయులు ,విజయ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సరస్వతీ విద్యాలయంలో ఘనంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ జన్మదినం



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండల కేంద్రంలో సోమవారం రోజు దివంగత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదినం సందర్భంగా సరస్వతి విద్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తౌర్ర విష్ణు మరియు పాఠశాల ప్రిన్సిపల్ పంజాల నర్సయ్య మాట్లాడుతూ వారు మన రాష్ట్రానికి చేసిన సేవలను తలుచుకుంటూ పిల్లలకు ఆయన యొక్క గొప్పతనం గురించి వివరించారు . అదేవిధంగా పేద విద్యార్థి అయిన రాగిరు అరున్ కుమార్ కు నూతన వస్త్రాలు బహుకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బూడిద శేఖర్ ,పాఠశాల వైస్ ప్రిన్సిపల్ ఐలయ్య, సుధాకర్, విష్ణు, యాసిన్, లలిత, సంతోష, మహేశ్వరి, మాధవి, సంధ్య, ఆదర్శ,శైలజ, కృష్ణ వేణి, గంగా, మాధవి పాల్గొన్నారు .

# ఎస్సైలు నాగరాజు,కృష్ణయ్యలని

## సన్మానించిన నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు కానుగంటి శ్రీశైలం




**తరంగాలు ,ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నుండి బదిలీపై వెళుతున్న ఎస్ఐ నాగరాజుని బదిలీపై వచ్చి సోమవారం రోజు బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ కృష్ణయ్యని నీడ్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం బాలల హక్కుల పరిరక్షణ వేదిక మండల కన్వీనర్ కౌకుంట్ల మధుసూదన్ రెడ్డి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోసన కిష్టయ్య,వడ్డెర సంఘం గ్రామ అధ్యక్షుడు బొంత మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు(ఎం) డబల్ బెడ్ రూమ్ లలో సెప్టిక్ ట్యాంక్ సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలి







**-తహసిల్దార్ కార్యాలయము ముందు ధర్నా**
**-సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం ఆధ్వర్యంలో**

**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో ఉన్న డబల్ బెడ్ రూమ్లలో బహిర్భూమికి వసతులు లేవని వెంటనే సెప్టిక్ ట్యాంకుని నిర్మాణం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .గురువారం రోజున ఆత్మకూరు మండల కేంద్రంలోని డబల్ బెడ్ రూమ్లలో ఉన్న సమస్యలను సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా పర్యటించి అక్కడ నివాసం ఉంటున్న వారిని అడిగి తెలుసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా వేముల భిక్షం మాట్లాడుతూ డబల్ బెడ్ రూమ్లలో నివాసం ఉంటున్న మహిళలు బహిర్భూమికి వెళ్ళడం కోసం పాతకాలం పద్ధతులలో చెట్లు వెతుక్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.కనీసం సెప్టిక్ ట్యాంకులు, సి.సి రోడ్లు ఏర్పాటు చేయడం, డ్రైనేజీ నిర్మించడం కనీస బాధ్యత అని అయినా ప్రభుత్వాలు విస్మరించాయని కరెంట్ తీగలను ఇంటి కిటికీలకు ఆనుకునే పద్ధతులు నిర్మాణం చేశారని ఫలితంగా వర్షాకాలంలో షార్ట్ సర్క్యూట్ అయ్యే ప్రమాదం ఉన్నదని తెలియజేశారు .ఇంటికి కిటికీల ప్రేమలున్నాయి తప్ప గ్లాస్ లు గానీ,చెక్కలు గాని లేవని రాత్రి వేళలో అన్నం ప్లేట్లలో పురుగులు నిండుతున్నాయని నివాసం వుంటున్నవారు ఇబ్బందుల పడుతున్నారని తెలియజేశారు.తక్షణమే ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని ఆర్ఐ (మల్లికార్జున్)కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఇట్టి వినతి పత్రం కలెక్టర్ కి పంపివ్వగలరని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు రచ్చ గోవర్ధన్, తుమ్మల సత్యనారాయణ రెడ్డి, గర్దాసు బాలయ్య, రచ్చ రమేష్, ఆవుల సారమ్మ, వనం అలివేల, మాండ సంతోష, గంధంల రజిత, ఆవుల యాదయ్య, ఎండి అనిష్ప, ఆవుల రాజమ్మ, జిడ్డి నాగమణి, ఎద్దు సురేష్, ఎండి జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్స్ కి ఎంపిక అయిన సరస్వతి విద్యాలయం విద్యార్థులు



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరిలో ఇటీవల జరిగిన జిల్లా స్థాయి స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్ లో ఆత్మకూర్(ఎం) మండల కేంద్రానికి చెందిన సరస్వతి విద్యాలయం ఇ/మీ స్కూల్ విద్యార్థులు బూడిద శ్రీహర్ష తండ్రి బూడిద శేఖర్ గౌడ్,కోర మోహిత్ రత్న తండ్రి కోర అశోక్ లు స్టేట్ సెలక్షన్స్ కి ఎంపిక కావడం జరిగింది. వీరు 2024-25 విద్యా సంవత్సరానికి గాను తేదీ 11/07/2024 రోజు హకీం పెట్ స్పోర్ట్స్ స్కూల్ లో జరిగే రాష్ట్ర స్థాయి సెలక్షన్స్ కి హాజరుకానున్నారు. వీరిని పాఠశాల కరస్పాండెంట్ తౌర్ర విష్ణు , ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య గౌడ్ ,వైస్ ప్రిన్సిపాల్ కొమిరిశెట్టి ఐలయ్య మరియు ఉపాధ్యాయలు,తోటి విద్యార్థులు తల్లి దండ్రులు అభినందనలు తెలిపారు

# ఉద్యోగ విరమణ పొందిన హెూంగార్డును సన్మానించిన పోలీస్ కమిషనర్



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ఉద్యోగ విరమణ పొందిన హెూంగార్డులు షేక్. మాస్తాన్ హెచ్ జి 595 ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాధ్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలతో పోలీస్ అధికారుల మన్ననలు పొందారని పోలీస్ కమీషనర్ కొనియాడారు.రిటైర్ మెంట్ తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదని, మీ విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో, ఏ ఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, హెూంగార్డ్ ఆర్ ఐ సురేష్, హెూంగార్డ్ ఆఫీసర్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు మహ్మద్ రఫీ, నాగరాజు, రవి హెూంగార్డ్ ఆఫీసర్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తాజా మాజీ జడ్పీటీసీ నరెందర్ గుప్తాని సన్మానించిన టీజేయూ మండల కమిటీ



**తరంగాలు , ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో తాజా మాజీ జెడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తాను తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నరేందర్ గుప్తా మాట్లాడుతూ పదవులు ఉన్నా లేకున్నా ప్రజాసేవలో ముందు ఉంటానని, అలాగే ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండి ప్రజా సమస్యలపై ఎల్లప్పుడూ పోరాడే జర్నలిస్టులకు అండగా ఉంటానని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఎండీ నిరంజన్ వలి,టీజేయు గౌరవ అధ్యక్షులు నోముల రవీందర్ రెడ్డి, టిజేయు మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు,టీజేయు మండల ఉపాధ్యక్షుడు ఎస్.కె అజిత్, మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మల్లేష్,టిజేయు మండల కార్యదర్శి మేడి శ్రీనివాస్,టీజేయు సహాయ కార్యదర్శి పానుగంటి బాలగంగాధర్,టీజేయు కోశాధికారి కట్టెకోల రమేష్,టిజేయు మండల కార్యవర్గ సభ్యురాలు దంతూరి సుమలత,గుర్రం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాయగిరి యూనిటీ ఫార్మసీ కళాశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం

**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ పరిధిలోగల రాయగిరి యూనిటీ ఫార్మసీ కళాశాలలో సోమవారం రోజున అగర్వాల్ ఐ క్లినిక్ భువనగిరి వారి ఆధ్వర్యంలో కళాశాలలోని సిబ్బందికి మరియు విద్యార్థిని విద్యార్థులకు సుమారుగా 200మందికి ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించారు. కంటి సమస్యతో బాధపడుతున్న వారిని గుర్తించి ఉచితంగా కంటి అద్దాలు మరియు మందులు అందజేశారు. అనంతరం కళాశాల చైర్మన్ ఈ ప్రభాకర్ రెడ్డి,ప్రిన్సిపల్ అంపటి శ్రీనివాస్ మాట్లాడుతూ మా యొక్క కళాశాలలో కంటి వైద్య శిబిరం నిర్వహించిన అగర్వాల్ ఐ క్లినిక్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సరిత, ఎండి ఇస్మాయిల్, సాహితి, ప్రియాంక, దివ్య, రాజీవ్, హైమద్, నాగరాజు, అమర్నాథ్, అమూల్య, పారిజాత, అనిత, మౌనిక,శైలజ, ఏ ఓ సునీత తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# వేంసూరు సహకార సంఘాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

**-నాబార్డ్ తరపున చాలా నిధులు ఉన్నాయి**
**-వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం సత్తుపల్లి :** వేంసూరు సహకార సంఘాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుటకు రాష్ట్ర ప్రభుత్వం, నాబార్డ్ తరపున ఎన్ని నిధులైన ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం మంత్రి వేంసూరులో ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చే ఏర్పాటుచేయబడిన నూతన పెట్రోల్ బంక్ ను స్థానిక సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రైతులకు డ్రోన్, మేకనైజేషన్, డ్రిప్, ఫర్టిలైజర్ తదితరాలు సహకార సంఘాల ద్వారా అందించుటకు వెసులుబాటు కల్పిస్తామన్నారు. సహకార స్ఫూర్తితో సహకార సంఘాలు వచ్చాయని, సహకార సంఘంలో ఎంతమంది సభ్యులుంటే అంతమందికి ఋణాలివ్వాలన్నారు. పావలావడ్డి, వడ్డీ



లేని రుణాలు అందించడానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. 2 లక్షల ఋణమాఫీ క్రింద ఆగస్టు 15 లోగా రైతులకు రూ. 31 వేల కోట్లు ఆందిస్తామన్నారు. రైతు భరోసా అమలుకు రైతుల నుండి అభిప్రాయాలు స్వీకరిస్తున్నట్లు, సాక్షు భూమి, కష్టపడ్డ రైతులకు రైతు భరోసా అందాలన్నారు. రైతులతో కూలంకషంగా చర్చించిన మీదట, వారి అభిప్రాయాలను బట్టి ఉపసంఘం తగు నిర్ణయం తీసుకోనున్నట్లు మంత్రి అన్నారు. రైతులందరికీ భూమికి ప్రభుత్వమే ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించేలా చర్యలు తీసుకోనున్నట్లు, శాఖాపరంగా కంపెనీల నుండి టెండర్లు పిలిచి రైతులందరికీ మేలు కలిగేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతు భీమా కు ప్రభుత్వం రూ. 2 వేల కోట్ల ప్రీమియం చెల్లించాలని, దీనికై చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. తమ్మిలేరు, కృష్ణ జలాలు రాకపోయినా గోదావరి జలాలు తెచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆగస్టు 15 వరకు లంకాసాగర్ కు గోదావరి జలాలు రప్పిస్తామన్నారు. గోదావరి జలాలతో ప్రాంతం సస్యశ్యామలం చేయడం తన కోరిక అని మంత్రి తెలిపారు. అభివృద్ధి నిరంతర ప్రక్రియని అన్నారు. పామాయిల్ సాగును ప్రోత్సహించాలని, ఈ సంవత్సరం ఆఖరికి వేంసూరులో పామాయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటుచేస్తామని అన్నారు. కేంద్రంతో పామాయిల్ కు గిట్టుబాటు ధర స్థిరీకరణ కు చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి తుమ్మల తెలిపారు.గ్రీన్ ఫీల్డ్ రహదారికి 2 ఎంట్రీ, 2 ఎక్జిట్, సర్వీసు రోడ్ మంజూరు సాధించిన మంత్రిని ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఎంట్రీ, ఎక్జిట్ పాయింట్లను మంత్రి ఈ సందర్భంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, డిసిఓ ఖుర్షీద్, డిసిసిబి సిఇఓ రెహ్మాన్, గ్రీన్ ఫీల్డ్ సీనియర్ ఇంజనీర్ రఘునందన్, వేంసూరు ఎంపిపి పగుట్ల వెంకటేశ్వర రావు,వేంసూరు పిఏసీఎస్ అధ్యక్షులు తక్కెళ్లపాటి గోపాలకృష్ణ, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల గుండెల్లో చిరస్మరణీయుడు వైఎస్ఆర్.





**-జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంపల్లి దేవేందర్ రావు.**

**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:** పేదల గుండెల్లో చిరస్మరణీయుడు దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అని వరంగల్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంపల్లి దేవేందర్ రావు అన్నారు. సోమవారం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంపల్లి దేవేందర్ రావు హాజరై కాంగ్రెస్ శ్రేణులతో కలిసి వై,ఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదవాడు గొప్పవాడు కావాలి.రైతు రాజు కావాలని కలలుగని వాటిని సహకారం చేసిన గొప్ప నాయకుడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. సంచలనాత్మకమైన సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి అన్ని సామాజిక వర్గాలకు ముఖ్యమంత్రి స్థానంలో ఉండి న్యాయం చేసిన ఘనత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కే చెందుతుందన్నారు.ఆనాడు ఒంటి చేత్తో కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో,కేంద్రంలో రెండుసార్లు అధికారంలోకి తెచ్చిన నాయకుడు వైయస్ఆర్ అని గుర్తు చేశారు.ఎంతోమంది పేద ప్రజలకు ఉచితంగా ఆరోగ్యశ్రీ పథకం ద్వారా వైద్య సేవలు అందించారని అంతేకాకుండా ఫీజు రియంబర్స్మెంట్ పథకం ద్వారా నిరుపేద విద్యార్థులకు ఉన్నత చదువు అందించారని అన్నారు. రైతులకు ఏక కాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేసిన ఘనత వైఎస్ఆర్ కే దక్కిందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మల్లెపాక సమ్మయ్య, దేవాలయ చైర్మన్ మైదం బుచ్చిమల్లు, జిల్లా నాయకులు జక్కి గోపాల్,మండల నాయకులు గడ్డం సమ్మయ్య, గుంటి కుమారస్వామి, నాంపల్లి శ్రీనివాస్, గడ్డల పెద్ద శ్రీనివాస్, జోగుల పరుశరాములు, రాములు, సాతుపల్లి భాస్కర్, లెల్లెల యాకనాథం, మంద భాస్కర్,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి విశ్వబ్రాహ్మణ సంఘం ఆర్థిక సహాయం



**తరంగాలు /సంగెం**
అనారోగ్య సమస్యలతో సంఘ సభ్యులు మృతి చెందడంతో అతని కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన శ్రీ విఘ్నేశ్వర విశ్వబ్రాహ్మణ సంఘం. వివరాల్లోకి వెళితే సంగెం మండలంలోని కాపుల కనపర్తి గ్రామానికి చెందిన మహారాజు లింగమూర్తి అనారోగ్య సమస్యతో జూన్ 28 నా మరణించగా శ్రీ విగ్నేశ్వర విశ్వబ్రాహ్మణ సంఘం ఆ మృతుని కుటుంబానికి అండగా ఉండాలని ఉద్దేశంతో 5000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. వీరి ఆర్థిక సహాయాన్ని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు మహారాజు రాజు, గౌరవ సలహాదారులు సుతారి బాలకృష్ణ, సుతారి అశోక్, మహారాజు విశ్వనాథం, ఉపాధ్యక్షులు శివశంకర్, ప్రధాన కార్యదర్శి సుతారి రాంప్రసాద్, క్యాషియర్ మహారాజ్ శివకృష్ణ, కార్యవర్గ సభ్యులు: సుతార్ శివ, మహారాజు నరేష్,మహారాజు రాజేష్,మహారాజ్ శివప్రసాద్, మహారాజ్ హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పిఏసిఎస్ వంగపల్లి ద్వారా అందించే రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**-మాజీ డిసిసిబి చైర్మన్ మరియు వంగపల్లి పిఏసిఎస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం యాదగిరిగుట్ట మండలం వంగపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ద్వారా మంజూరైన దీర్ఘకాలిక రుణాలను మాజీ డిసిసిబి చైర్మన్ మరియు పిఏసిఎస్ వంగపల్లి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. వారిలో చిన్న కందుకూరు గ్రామానికి చెందిన సుబ్బూరు శ్రీనివాస్ డైరీ లోన్ 3,50,000 బీ భీమగాని బాలరాజు చిన్న కందుకూర్ డైరీ లోన్ 2,85,000 బీ భీమగాని పార్వతమ్మ చిన్న కందుకూర్ డైరీ లోన్ 300000 బీ వంగపల్లి శ్రీనివాస్ మోటకొండూర్ డైరీ లోన్ 300000 లు గల చెక్కులను సోమవారం రోజు లబ్ధిదారులకు అందజేశారు. మొత్తం 12 లక్షల 35వేల రూపాయల చెక్కులను అందజేశారు. అదేవిధంగా ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులందరూ పిఏసిఎస్ వంగపల్లి ద్వారా లభించే రుణాలు మరియు సేవలను సద్వినియోగం చేసుకోవాలని అదేవిధంగా రుణాలు తీసుకున్న వారు సకాలంలో చెల్లించి సహకార సంఘం అభివృద్ధికి తోడ్పాటు అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు,పిఏసిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శానిటేషన్,వనమహోత్సవం పైన సమీక్షా సమావేశం నిర్వహించిన ఎంపీడీఓ ఎండీ నిరంజన్ వలీ





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీసులో వన మహోత్సవం ,శానిటేషన్ పై పంచాయతీ కార్యదర్శులకు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ లకు నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎంపీడీఓ ఎండీ నీరంజన్ వలీ మాట్లాడుతూ వన మహోత్సవం కార్యక్రమంలో మొక్కలు పెట్టడానికి సమయం దగ్గరలో ఉన్నందున గుంతలు త్వరగా పూర్తిచేయాలని,గ్రామాల్లో పండ్ల తోటలు పెట్టుకునే రైతుల వివరాలు సేకరించి ఎస్టీమేషన్స్ వేయించి పనులు ప్రారంభించాలని అన్నారు.ఈ వర్షాకాలంలో గ్రామాల్లో పిచ్చి మొక్కలు పెరిగడంతో దోమలు వస్తాయి అని వాటి వలన ఈ వర్షకాలం సీజన్లో వైరల్ ఫీవర్ వస్తుంటాయి అందువలన గ్రామాల్లో శానిటేషన్ వర్క్ ఎప్పటికప్పుడు క్లీన్ గా చేయించాలని పంచాయతీ తెల్పడం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీఓ జులూరు పద్మావతి, ఏపీఓ బోడిగే రమేష్,టీఏలు ఏగు మల్లేష్, దంతూరి శ్రీశైలం, జమాండ్ల యాదిరెడ్డి, దొమ్మేటీక నిర్మల,పంచాయతీ కార్యదర్శులు ఆంబోజు శేఖర్,సిహెచ్ జనరంజన్, బాలరాజు, శ్రీనివాస్,సహేష్, స్వామి, తదితరులు మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు లోడి సుమలత, డి నర్మద, ఎస్ యాదమ్మ, నాగమణి, గుర్రం సురేష్, కిష్టయ్య, రవిందర్ రెడ్డి, ఇస్తారి, రాములు, మల్లేష్, డి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరులోని 7 వ వార్డు సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**-కాసుల భాస్కర్ యూత్ కాంగ్రెస్ ఆలేరు టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలో సోమవారం రోజున ఆలేరు 7వ వార్డులో మోరీలు నిండి దుర్వాసన వస్తున్నాయని అలాగే నల్లాల ద్వారా ఇంట్లోకి వచ్చే నీళ్ళు ఎర్రగా,చెత్తతో వస్తున్నాయని ఆలేరు మున్సిపల్ కమీషనర్ కి వివరించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మొగిలిపాక కృష్ణ, కొనసాని వెంకటేష్, చింతల చింటూ, చిన్న, సురేష్, శంకర్, ఎర్ర పోచమ్మ,మొరబ్ యాదమ్మ,సరిత తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి వాటిని రక్షించాలని

**-పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి.**



**తరంగాలు /సంగెం**
మండలం కాపుల కానిపర్తి గ్రామంలో సోమవారం నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలను నాటారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఖాళీ స్థలాలలో మొక్కలు నాటాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వనమహోత్సవ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని తెలిపారు మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ చాలా ముఖ్యమని, మొక్కల సంరక్షణ బాధ్యతను అధికారులతో పాటు స్థానికులు కూడా తీసుకోవాలని కోరారు. భవిష్యత్ తరాలకు కాలుష్య రహిత వాతావరణం కల్పించడానికి మొక్కలు పెంచడం మనందరి బాధ్యత అన్నారు. మానవాళి మనుగడకు జీవనాడి అని, నేటి వాతావరణం లో మార్పులకు వాహనాలతో వచ్చే పొల్యూషన్ కు చెట్లే జీవనాడని అన్నారు. భూమి వేడి తగ్గాలన్న సకాలంలో వర్షాలు కురవాలన్న ప్రతి వ్యక్తి మొక్కలను నాటాలని తెలిపారు.మొక్కలు పెంచడం వలన పరిశుద్ధమైన వాయువు లభిస్తుందని కాలుష్యాన్ని నివారించవచ్చని తెలిపారు.మొక్కలు నాటడం వల్ల వర్షాలు విస్తారంగా కురుస్తాయని,రైతులకు పంటలు బాగా పండుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, మండల ఫీల్డ్ అసిస్టెంట్లు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు

## మండల కాంగ్రెసు కార్యాలయం వద్ద ఘనంగా వైఎస్సార్ జయంతి



**తరంగాలు ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో సోమవారం రోజు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కీ,, శే,, డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రైతులకు ఉచిత విద్యుత్, ఆరోగ్య శ్రీ, ఫీజు రియింబర్స్‌మెంట్, 108 అంబులెన్స్ సేవలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం,రైతు రుణమాఫీ లాంటి మరెన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి తెలుగు ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న మరపురాని మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. వైఎస్సార్ జయంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో పార్టీ కార్యాలయం వద్ద వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు గౌడ్,పీఎసీఎస్ ఛైర్మెన్ జిల్లాల శేఖర్ రెడ్డి, డైరక్టర్ ఎగ్గిడి యాదగిరి, బీసీ సెల్ మండల అద్యక్షులు కట్టెకోల హన్మంతు, తాజా మాజీ మండల సర్పంచ్ల ఫోరమ్ అద్యక్షులు జన్నాయికోడె నగేష్,పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు పోతగాని మల్లేష్ గౌడ్, ఫిషరీస్ కార్పొరేషన్ మండల ఛైర్మెన్ ఎద్దు వెంకన్న, ఓబీసీ సెల్ జిల్లా కార్యదర్శి ఎలగందుల మహేష్, యూత్ కాంగ్రెస్ పట్టణ అద్యక్షులు గుండెగాని కిరణ్ గౌడ్, ఎన్ఎస్యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్,ఎన్ఎస్యూఐ మండల అద్యక్షులు యాస సుభాష్ రెడ్డి, నాయకులు మాలి శంకర్ రెడ్డి, ఉడుతల నరేష్, బత్తిని యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలి

**-ఖమ్మం పి డి ఎస్ యు**
**-తెలంగాణ నారాయణ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి**
**-అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ కి వినతి పత్రం**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో** ఖమ్మం జిల్లా అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈరోజు పి డి ఎస్ యు ఆధ్వర్యంలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని అద్దె భవనాలతో నడుపుతున్న హాస్టల్స్, గురుకులాల కు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని పెరిగిన ధరలకు అనుకూలంగా మెస్ ఛార్జీలను పెంచాలని పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్ విడుదల చేయాలని, అనుమతులు లేకుండా కొనసాగిస్తున్న ఇంటర్నేషనల్ స్కూల్స్ పై చర్యలు తీసుకోవాలని,ఖమ్మం జిల్లాలో తెలంగాణ నారాయణ స్కూల్ బస్సులో మందు బాటిల్ దొరికిన ఖమ్మం జిల్లా ఎక్సేంజ్ అధికారులు ఏమి పట్టించుకోకుండా వదిలేసిన పరిస్థితి ఈరోజు ఖమ్మం నగరంలో కనపడతున్నాయని,వాటి పై చర్యలు తీసుకోవాలని ఈరోజు ఖమ్మం జిల్లా అడిషనల్ కలెక్టర్మధుసూదన్ కి వినిత పత్రం అందజేయడం.ఈ సందర్భంగా. పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి మస్తాన్ పాల్గొని మాట్లాడుతూ. ఖమ్మం జిల్లాలో తెలంగాణ నారాయణ స్కూల్ బస్సులో ఈరోజు కమ్మంపల్లి మండల పరిధిలో విద్యార్థులను తీసుకొస్తున్న బస్సులో మందు బాటిల్ దొరికిన ఖమ్మం జిల్లా ఎక్స్చేంజ్ అధికారులు ఏమి పట్టించుకోకుండా వేసిన పరిస్థితి కనపడతా ఉంది తక్షణమే తెలంగాణ నారాయణ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారులను వారు కోరారు ఎనిమిది నెలలు కావస్తున్న ఉన్న సమస్యను పరిష్కరించకుండా ఎక్కడ పడేసినవి అక్కడే ఉన్న పరిస్థితి కనపడతా ఉంది విద్యార్థులు చదువుకోవాలంటే సరిగా గదులు బాత్రూమ్స్ లేక బుక్స్ రాక ఇబ్బందులకు గురవుతున్నారు ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలని వారు అన్నారు కానీ జిల్లా అధికారులు ఏమి తెలియనట్టుగా నిమ్మికి నీరెత్తిన్ లాగా ఉన్న పరిస్థితి ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారులు ఉన్నారు ఖమ్మం జిల్లాలో అనుమతులు లేకుండా పాఠశాల యజమాన్యాలు స్కూల్స్ నడుపుతున్న జిల్లా విద్యాశాఖ అధికారులు ఏమి పట్టించుకోకుండా వవరిస్తున్నారు అధిక ఫీజులు తీసుకుంటున్న చర్యలు తీసుకోవాలి విద్యార్థుల ప్రాణాలు కాపాడాలి వారు ప్రభుత్వాన్ని కోరారు ప్రతిప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలి ఎస్ ఆర్%ఊ%బి జి ఎన్ ఆర్ డిగ్రీ, పీజీ ఉమెన్స్ కళాశాలకు అనుబంధంగా ఉన్న మహిళల హాస్టల్స్ లో విద్యార్థులు చదువుకుంటున్న నడవాల్సిన పరిస్థితి ఖమ్మం నగరంలో కనపడతా ఉంది మహిళా విద్యార్థులు క్లాసులకు సమయానికి అటెండ్ కాకుండా చదువులకు దూరం దూరమవుతున్నారు ఆ కళాశాలలో ఉన్న పరిస్థితి కనపడుతుంది ఖమ్మం నగరంలోని తెలంగాణ నారాయణ స్కూల్ యజమాన్యం బస్సులలో మందు పార్టీలు నడుపుతున్న ఎక్సేంజ్ పోలీస్ అధికారులు వాటిని చూసి బస్సును పట్టుకొని వదిలేసిన పరిస్థితి కనపడతా ఉంది ఈరోజు కామేపల్లి మండల కేంద్రంలో కనపడతా ఉంది తక్షణమే తెలంగాణ నారాయణ స్కూల్ యజమాన్యం పై చర్యలు తీసుకోవాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ స్పందించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించని ఎడల పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని వారు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు. రామకృష్ణసందీప్ భాస్కర్ తరుణ్ మహేష్ నితిన్ పాల్గొన్నారు.

## అవినీతి ముందు నిజాయితీ ఓడిపోయింది






**-అశ్వరావుపేట ఎస్సై శ్రీరాములు శ్రీనివాస్ కి న్యాయం జరిగేనా**

**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** అశ్వరావుపేట రాణాలో ఓ దళిత కుసుమం నేల రాలింది. కారణం ఏదైనా... కారకులు ఎవరైనా కన్న తల్లి దండ్రులను కట్టుకున్న భార్యను వదిలి, ఇద్దరు పసిబిడ్డలను తండ్రిలేని వాళ్ళను చేసి, సమాజానికి ధైర్యం ఇచ్చే ఓ పోలీస్ అధికారి పరిస్థితులను ఎదిరించే పరిస్థితి లేక గుండె బరువెక్కి భారమై ఆత్మహత్యే శరణ్యం అనుకోని అన్ని వదిలి వెళ్లిపోయారు. ఇక పోరాడ లేనని,అలసి సొలసి మృత్యు ఒడిలో శాశ్వతంగా నిదిరిస్తున్నాడు.కారణం ఏదైనా,కారకులెవరైనా ఓ యువ పోలీస్ అధికారి తిరిగిరాని లోకాలకు వెళ్ళిపోయారు. మంచికి మారుపేరు, నిజాయితీకి నిలువెత్తు రూపం, ఒక నిజాయితీ గలిగిన ఎస్సైని కోల్పోయామని అశ్వరావుపేట ప్రజలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న సమయం,ఎస్సై శ్రీరాములు శ్రీనివాస్ కి అశ్వరావుపేట మండల వాసులు ఘననివాళ్లి అర్పించారు.

## స్వర్ణగిరి దేవాలయాన్ని దర్శించుకున్న టీజేయు రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావు



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో గల యాదాద్రి తిరుమల స్వర్ణగిరి క్షేత్రాన్ని సోమవారం రోజున కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు, జనతా టీవీ చైర్మన్ కప్పర ప్రసాద్ రావు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ శానూర్ బాబా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ ఖాజా ఫస్యుద్దీన్,జిల్లా ప్రధాన కార్యదర్శి జి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## పాత గొడవల నేపథ్యంలో యువకుని పై దాడి

**-యువకుడి పరిస్థితి విషమం**
**-మెరుగైన చికిత్స కై గుంటూరు జి .జి. హెచ్ కు తరలింపు**



**తరంగాలు/రేపల్లె ప్రతినిధి** గుంటూరు జిల్లా రేపల్లె మండలంలోని ఊలుపాలెం గ్రామానికి చెందిన ఖైతేపల్లి నాగరాజుకు అదే గ్రామానికి చెందిన మరి కొందరితో పాత గొడవలు ఉన్నాయి. ఈ క్రమంలో ఆటో డ్రైవర్ నాగరాజు ప్రయాణికులను ఎక్కించుకు నల్లూరుపాలెం నుండి రేపల్లె వైపు వెళుతున్న క్రమంలో అరవపల్లి గ్రామం శివారు లోనికి రాగానే దారికాచి ఉన్న కొందరు వ్యక్తులు ఆటోను అడ్డగించారు.పరిస్థితిని గమనించిన కైతేపల్లి నాగరాజు ప్రాణ భయంతో రోడ్డు ప్రక్కన ఉన్న చికెన్ షాప్ లోనికి వెళ్లి తలుపులు వేసుకున్నాడు.అయితే దాడిలో పాల్గొన్న వ్యక్తులు తలుపులను బద్దలు కొట్టి నాగరాజును బయటికి లాగి కర్రలతో, ఇనుప రాడ్లతో విచక్షణా రహితంగా కొట్టి గాయపరిచారు.తీవ్రంగా గాయపడిన బాధితుడిని స్థానికులు రేపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా..మెరుగైన చికిత్స కోసం వైద్యులు తెనాలి ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేశారు.ఘటన పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.అయితే బాధితుడు గతంలో పలు కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు.నిందితుల పై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ నజీర్ బేగ్ తెలిపారు.

## నేటికీ ప్రజల గుండెల్లో వైఎస్సార్ పదిలం

**-ఆయన సేవలు మరువలేనివి**
**ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం/కూసుమంచి:** తన సంక్షేమ పథకాలతో అట్టడుగు నుంచి అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూర్చిన ఉమ్మడి రాష్ట్ర దివంగత ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖర రెడ్డి నేటికీ ప్రజల గుండెల్లో పదిలంగా ఉన్నారని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి అన్నారు. మహానేత 75వ జయంతిని పురస్కరించుకుని సోమవారం తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి ఖమ్మం, కూసుమంచి క్యాంప్ కార్యాలయాల్లో, కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ చిత్రపటాలకు పూలమాలలు వేసి.. జోహార్ వైఎస్సార్ అంటూ ఘన నివాళులు అర్పించారు.మంత్రి పొంగులేటి ఖమ్మం క్యాంప్ కార్యాలయంలో ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తో కలిసి ఎంపీ రఘురాంరెడ్డి కాంగ్రెస్ నాయకులు, శ్రేణుల నడుమ కేక్ కట్ చేశారు. అనంతరం ప్రజల నుద్దేశించి, కాంగ్రెస్ శ్రేణులను ఉద్దేశించి, ఎంపీ మాట్లాడుతూ.. దివంగత నేత వైఎస్సార్ రెండు దఫాల ముఖ్యమంత్రి పదవిలో ఉన్నప్పుడు కేవలం ఆరున్నర ఏళ్ళ లోనే ఉమ్మడి రాష్ట్రానికి ఎంతో చేశారని గుర్తుచేసుకున్నారు. ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్మెంట్, 108 వంటి ప్రతిష్టాత్మక పథకాలతో పేదల కలను సాకారం చేశారని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులతో రైతన్నలకు అండగా నిలిచారని చెప్పారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో చేసింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. ఆ దివంగత మహానేత వైయస్సార్ పేరు నిలిపేలా, ఆయన స్ఫూర్తి నింపేలా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి, ఇతర మంత్రివర్గం నేతృత్వంలో ప్రజా సంక్షేమ పాలన మన రాష్ట్రంలో సాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఎంపీపీలు శ్రీనివాస్, మంగీలాల్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, రామ సహాయం మాధవి రెడ్డి, కాంగ్రెస్ కూసుమంచి మండల అధ్యక్షులు మట్ట గురవయ్య, నాయకులు నల్లమల వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, హాఫీజుద్దీన్, బజ్జూరి వెంకటరెడ్డి, భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కొప్పుల చంద్ర శేఖర్ రావు, కొత్తా సీతారాములు, లింగాల రవికుమార్, మలీదు వెంకటేశ్వర్లు, పద్మజా రెడ్డి,కళా రెడ్డి,ఏనుగు వెంకటరెడ్డి, భీష్మ చారి,లింగారెడ్డి, అజ్మీర అశోక్ నాయక్,రమాదేవి,బాణాల లక్ష్మణ్,తిరుపతమ్మ, మాదాసు ఉపేందర్,పెండ్ర అంజయ్య, వెంపటి రవి,రామిరెడ్డి,చల్లా రామకృష్ణారెడ్డి,మొగిలిచర్ల సైదులు,తుపాకుల వెంకన్న, నరసింహారావు,తోట ప్రసాద్, చింతమల్ల గురుమూర్తి,మెండె వెంకటేష్ యాదవ్,యువనేత గోపి,కాంపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తుల కు వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి.





## -కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి**
సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీమతి విద్యా చందనతో కలిసి అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారా నికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని పరిష్కారాన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

**ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు కొన్ని :**
సుజాతనగరం మండలం చుంచుపల్లి తండా రమేష్ s/o శంకర్ సుజాతనగర్ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 970 లో 4 మరియు 987 లో 3.25 గుంటల వారసత్వ భూమి కలిగి ఉన్నానని, కొత్త పట్టాదారు పాస్ బుక్ ఇప్పించవలసిందిగా చేసుకున్న దరఖాస్తును తగు చర్యలు నిమిత్తం సుజాతనగర్ తాసిల్దార్ కు ఎండార్స్ చేశారు.రుద్రంపూర్ మండలం చుంచుపల్లి గ్రామంలో నివసిస్తున్న ఆర్కే. స్వామి s/oసెల్వ రాజు (లేటు ) సింగరేణి యాజమాన్యం వారు ఓపెన్ కాస్ట్ విస్తీర్ణం లో భాగంగా ఎస్ ఆర్ టి ఏరియాలో ఇళ్లను ఖాళీ చేస్తున్నారని, ఇల్లు కోల్పోయే వారికి ఇచ్చే నష్టపరిహారం క్రింద 100 గజాల చొప్పున స్థలాలు ఇచ్చిన ఇచ్చి ఉన్నారు, వారు ఎంక్వయిరీ సమయంలో మేము లేము అని అందుకని మాకు నష్టపరిహారం అందలేదని, తిరిగి రెండోసారి దరఖాస్తు చేసినప్పటికీ నష్టపరిహారం అందలేదని, మాది సొంత ఇల్లు మాకు అన్యాయం జరుగుతుందని చేసుకున్న దరఖాస్తు ను తగు చర్యలు నిమిత్తం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ల్యాండ్ ఆక్టివేషన్ కు ఎండార్స్ చేశారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని ఒడ్డుగూడెం ప్రజలు గత కొన్ని సంవత్సరాలుగా మా ప్రాంతమునకు మున్సిపల్ త్రాగునీరు సౌకర్యం లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని చేసిన దరఖాస్తును తగు చర్యల నిమిత్తం మున్సిపల్ కమిషనర్ పాల్వంచకు ఎండార్స్ చేశారు. పాల్వంచ మండలం పాలకోయ తండాలో నివసిస్తున్న జాల గంగోత్రి w/o జాల కిరణ్ కొత్త రేషన్ కార్డు కోసం చేసిన దరఖాస్తును తగు చర్యల నిమిత్తం పౌర సరఫరాల అధికారికి ఎండార్స్ చేశారు.మణుగూరు మండలం సమితి సింగారం గ్రామంలో నివసిస్తున్న షేక్ షమీన కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని,గత 12 సంవత్సరాలుగాకిరాయి ఇంట్లోఉంటూ జీవనం సాగిస్తున్నామని తమ ఆర్థిక పరిస్థితి బాగోలేదని, కుటుంబ పోషణ భారమైందని కిరాయిలు కట్టుకునే స్థితి లేనందువలన డబుల్ బెడ్ రూమ్ చేసిన దరఖాస్తును మణుగూరు తాసిల్దార్ కు ఎండార్స్ చేశారు. అన్నపురెడ్డిపల్లి మండలం భీమునిగూడెం లో నివాసముంటున్న కలం వెంకటేశ్వర్లు s/o ఆదిరాజులు తమకు ఊటుపల్లి రెవెన్యూ పంచాయతీ పరిధిలో సర్వేనెంబర్ 101 లో మూడు ఎకరాల వారసత్వ భూమి ఉన్నదని, సదరు భూమిని రెండుసార్లు సర్వే చేసినప్పటికీ ఇప్పటివరకు పట్టాదారు పాస్ పుస్తకం రాలేదని దానివలన నేను ప్రభుత్వ పథకాలు మరియు సొసైటీలో ధాన్యం అమ్మ లేకపోతున్నామని, మందు కట్టలు,విత్తనాలు కూడా ఇవ్వడంలేదని చేసిన దరఖాస్తును తగు చర్యల నిమిత్తం అన్నపురెడ్డిపల్లి తాసిల్దార్ కు ఎండార్స్ చేసి ఉన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులన్నిటికీ సత్వరమే పరిష్కారం చూపాలని తెలిపారు.సాధారణ బదిలీలలో భాగంగా అన్ని శాఖల అధికారులు తమ సిబ్బంది యొక్క బదిలీ దరఖాస్తులను 09-07-2024 నుండి 12-07-2024 వరకు సమర్పించాల్సిందిగా ఆదేశించారు. 13-07-2024 నుండి 18-07-2024 వరకు వచ్చిన దరఖాస్తుల పరిశీలన ఉంటుందని, తదుపరి ప్రభుత్వ ఆదేశాల మేరకు బదిలీలు చేపడతామని కలెక్టర్ తెలిపారు.బదిలీల దరఖాస్తులు సకాలంలో సమర్పించాలని అలసత్వం ప్రదర్శించొద్దని సూచించారు. అధికారులందరూ సమయపాలన పాటించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులందరూపాల్గొన్నారు.

# సంక్షేమ పాలనకు బాటలు వేసిన వైఎస్ఆర్



**తరంగాలు/తొర్రూరు:**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మాజీ ముఖ్యమంత్రి,దివంగత మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి సంక్షేమ పాలనకు బాటలు వేశారని కాంగ్రెస్ పార్టీ తొర్రూరు మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ల ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో సోమవారం వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా వైయస్సార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట తప్పని మడవతిప్పని ప్రజా నాయకుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వైయస్ రాజశేఖర్ రెడ్డి 1978లో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీలో చేరారని,1980 లో గ్రామీణ అభివృద్ధి మంత్రిగా పనిచేశారని,1982లో ఎక్సైజ్ శాఖ మంత్రిగా 1985లో ఇందిర గాంధీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నియమించారని, 2003 లో మూడు నెలలు సుదీర్ఘ పాదయాత్ర చేపట్టారని,తన ఎన్నికల ప్రచారంలో భాగంగా 11 జిల్లాలో 60 రోజుల్లో 1.500వందల కిలోమీటర్లు పాదయాత్ర చేశాడన్నారు.2004 నుండి 2009 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేశాడని,తన పాలనలో రైతులకు ఉచిత కరెంటు,రైతు రుణమాఫీ, గ్రామీణ ప్రజలకు ఆరోగ్య భీమా, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు ఉచిత అంబులెన్స్ సేవలు,మహిళలకు తక్కువ వడ్డీ రుణాలు, ఇందిరమ్మ ఇండ్లు, పేద విద్యార్థులకు అండగా ఉంటూ కళాశాలలకు ఫీజు రియంబర్స్ మెంట్,ఆరోగ్యశ్రీ, జలయజ్ఞం,చిన్న నీటిపారుదల ప్రాజెక్టులు నిర్మించడం జరిగిందన్నారు. పేదల సంక్షేమం కోసం పాటుపడిన వైయస్సార్ ను తెలుగు రాష్ట్రాల ప్రజలు మరువలేరని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు,మాజీ సర్పంచ్ పెదగాని సోమయ్య,మున్సిపల్ కౌన్సిలర్లు భూసాని రాము, నర్కూటి గజానంద్,కాంగ్రెస్ పార్టీ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, గుండాల నరసయ్య,కందాడి అచ్చిరెడ్డి, మేరుగు మల్లేశం గౌడ్,ధారావత్ సోమన్న,పింగిలి ఉష,వెంకటాచారి, ముద్దసాని సురేష్, వెన్నం సోమిరెడ్డి,సురేందర్,రావుల కిషన్ రెడ్డి,శీలం హరిత,ఇమ్మడి శ్రీనివాస్,రాములమ్మ,వెంకటేశ్వర్లు, రవీందర్ రెడ్డి, షేక్,ఎనగందుల శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్,వెలుగు మహేశ్వరి,వై.శ్రీనివాస్ అనిత, ప్రవీణ్ రెడ్డి, రోహిన్, సతీష్,చంటి,ఆకుల రవి, సుమలత తదితరులు పాల్గొన్నారు.

# తీగారం నుంచి హనుమాన్ తండాకు వెళ్ళే రోడ్డు పనులు వేగవంతం చేయాలి



**తరంగాలు ప్రతినిధి/ జఫర్గడ్:**
మండల కేంద్రంలోని తీగారం గ్రామం నుంచి హనుమాన్ తండాకు వెళ్ళే రోడ్డు ను ఉన్నత అధికారులు గాని స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి పట్టించుకోకపోవడం చాలా దురదృష్టకరం అని ఎస్ యఫ్ ఐ జనగామ జిల్లా సహాయ కార్యదర్శి యాకన్న రాథోడ్ అన్నారు.ఈ సందర్భంగా హనుమాన్ తండా రోడ్డు పరిశీలన చేసి అనంతరం ఎస్ యఫ్ ఐ జనగామ జిల్లా సహాయ కార్యదర్శి యాకన్న రాథోడ్ మాట్లాడుతూ అనునిత్యం గ్రామ నాయకులు ఈ రోడ్డు నుండి వస్తూ పోతూ ఉంటారు కానీ ఎవరు కూడా దీనిని పట్టించుకోవడం లేదు అని అన్నారు.ఈ రోడ్డు ద్వారా అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి అని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఈ పనులను అభివృద్ధి చేస్తరు అని అనుకుంటే ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే ఉన్నటువిధంగా ఉన్నదని యాకన్న రాథోడ్ అన్నారు. హనుమాన్ తండా రోడ్డు మీద నిర్లక్ష్యం వీడి తండా ను సందర్శించి అభివృద్ధిలో ముందు భాగంలో ఉండాలని అన్నారు . రోడ్డు కాంట్రాక్ట్ ఎవరైతే ఉన్నారో వారి మీద కఠిన చర్యలు తీసుకొని రోడ్డు పనులు పునరాభివృది చేయాలని కోరారు. ఇప్పటికైనా రోడ్డు బాగు చేయాలని అన్నారు. లేకపోతే రాబోయే రోజులలో ఆందోళనలు చేస్తామని వారు హెచ్చరించారు. ప్రజా ప్రతినిదులు ,ఉన్నత అధికారులు అయినా గానీ పట్టించుకోకపోతే ఎస్ ఎఫ్ ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి ఎమ్మెల్యే ఆఫీసును ముట్టడిస్తామని వారు హెచ్చరించారు.

# మృతురాలి భౌతిక దేహానికి కాంగ్రెస్ నాయకుల నివాళి.



**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:**
వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రంగు సంతోష్ సతీమణి రంగు సరోజన ఆదివారం గుండెపోటుతో హఠాత్ మరణం చెందారు. విషయం తెలుసుకున్న వరంగల్ జిల్లా కాంగ్రెస్ కిసాన్ అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ,సీనియర్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్ సోమవారం సరోజన భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మల్లెమాక సమ్మయ్య, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐ మృతికి కారకులైన సిఐ,కానిస్టేబుల్లను సస్పెండ్ చెయ్యాలి.

**-ఎస్సై కుటుంబానికి 2 కోట్ల రూపాయలు ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి.**
**-ఎస్సై మృతికి కారకులైన పోలీస్ అధికారులను ఉద్యోగం నుంచి శాశ్వతంగా తొలగించాలి**
**కొరకొప్పు.రామారావు**
**-డి వి జిల్లా అధ్యక్షులు.ఖమ్మం**



**తరంగాలు /ఖమ్మం టౌన్ :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండల ఎస్ఐ గా పని చేసిన శ్రీరాముల శ్రీనివాస్ చికిత్స పొందుతూ మరణించడం చాలా బాధాకరం, విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి,అవినీతికి తావివ్వకుండా నిజాయితీగా పని చేసిన యువ ఉద్యోగ నీ దళిత విద్యావంతుల వేదిక ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొరకొప్పు. రామారావు అన్నారు.ప్రజలను రక్షించాల్సిన పోలీసు వ్యవస్థ పోలీసులనే బలి తీసుకోవడం చాలా దురదృష్టకరమని అన్నారు.ఎస్సై శ్రీరాములు శ్రీనివాస్ మరణం మమ్మల్ని ఎంతగానో బాధించిందని ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నామన్నారు. విధి నిర్వహణలో శ్రీనివాస్ కి మంచి పేరు, గుర్తింపు ఉందని కావాలనే ఉద్దేశపూర్వకంగా కుల పరంగా ,మానసిక వేధింపులకు గురిచేసి అవమానపరచడం వల్ల ఎస్ఐ శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకొని చనిపోయారని అన్నారు.ఎస్ఐ శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకుని చనిపోవటానికి కారణమైన పోలీస్ అధికారులు సిఐ జితేందర్ రెడ్డి, కానిస్టేబుల్స్ సన్యాసి నాయుడు, శు భాని, శేఖర్, తెలంగాణకు చెందిన శివ నాగరాజు, తదితరులపై హత్యా నేరం కింద కేసు నమోదు చేసి, భారత రాజ్యాంగంలో పొందపరచిన ఆర్టికల్ 311 ప్రకారం ఉద్యోగాల నుండి శాశ్వతంగా తొలగించాలని డిమాండ్ చేస్తున్నాం. తెలంగాణ సమాజం ,దళిత సంఘాలు, ప్రజాసంఘాలు, అందరూ ఎస్సై శ్రీనివాస్ కుటుంబానికి అండగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూవజన సంఘాల నాయకులు దామల్ల సత్యనారాయణ, గొట్టుముక్కల శ్రీనివాస్, కృపాకర్, రేగళ్ల వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

# కుడా చైర్మేన్ గా ఇనుగాల వెంకట్రామిరెడ్డి పదవి బాధ్యతల స్వీకరణ

**-నగరాన్ని బెస్ట్ సిటీ గా తీర్చిదిద్దడమే కుడా చైర్మేన్ గా ధ్యేయం**
**-కుడా చైర్మేన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి**
**-శుభాకాంక్షలు తెలియజేసిన మేయర్,శాసనసభ్యులు**



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
నగరాన్ని బెస్ట్ సిటీ గా తీర్చిదిద్దడమే ధ్యేయం అని కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ (కుడా) చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి అన్నారు.ఈ సందర్భం గా బాధ్యతలు చేపట్టిన కుడా చైర్మేన్ కు నగర మేయర్ గుండు సుధారాణి లోక్ సభ్యురాలు కడియంకావ్య, శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కడియం శ్రీహరి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పింగిలి వెంట్రాం నరసింహా రెడ్డి, కుడా వైస్ చైర్మేన్ డా.అశ్విని తానాజీ వాకడే ఇతర ఉన్నతాధికారులు పలువురు ప్రజాప్రతినిధులు,నాయకులు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భం గా నిర్వహించిన పాత్రికేయుల సమావేశం లో కూడా చైర్మేన్ మాట్లాడుతూ ఈ పదవి రావడానికి కృషి చేసిన సోనియా గాంధీ రాహుల్ గాంధీ మల్లికార్జున ఖర్గే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గ సభ్యుల తో పాటు జిల్లా మంత్రులు వరంగల్ ఉమ్మడి జిల్లా నాయకులు ప్రజా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేశారు. వరంగల్ నగరాన్ని బెస్ట్ సిటీ గా మార్చడమే తన ధ్యేయమని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశం మేరకు ఔటర్ రింగ్ రోడ్డు (ఓ ఆర్ ఆర్)తో పాటు ఎయిర్ పోర్ట్ రోడ్లు పూర్తి చేయడం ప్రధాన అంశాలుగా స్వీకరించడం జరుగుతుందని తనకు పదవి రావడం లో కార్యకర్తలు జిల్లా నాయకుల సహకారం మరువలేనిదని వారికి ధన్యవాదాలు తెలిపారు.

# జిల్లాలో ఆగని గంజాయి రవాణా



తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి :

21 కేజీల ప్రభుత్వ నిషేధిత గంజాయిని కొత్తగూడెం త్రీటౌన్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని రెండు కార్లు,04 సెల్ ఫోన్లను సీజ్ చేశారు.సోమవారం సాయంత్రం ఐదు గంటల సమయంలో త్రీ టౌన్ ఎస్ఐ పురుషోత్తం తన సిబ్బంది పెట్రోలింగ్లో భాగంగా కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భావన బార్ అండ్ రెస్టారెంట్ వద్ద పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ప్రక్కన గల రైల్వే స్థలంలో పోలీసు వారిని చూసి పారిపోవడానికి ప్రయత్నిస్తున్న ఏడుగురు వ్యక్తులను పట్టుకోవడం జరిగింది.అనంతరం వారి వద్ద ఉన్న రెండు వాహనాలను తనిఖీ చేయగా నిషేధిత గంజాయిని గుర్తించడం జరిగిందని త్రీటౌన్ సిఐ శివప్రసాద్ తెలియజేశారు.వీరి వద్ద నుండి సుమారుగా 21 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన నిందితుల వివరాలు 1.బాదల్ రౌత్ తండ్రి గోకుల్ రౌత్ చర్లపల్లి కాప్రా మండలం, ఘట్కేసర్, మేడ్చల్ జిల్లా. 2.ముమ్మడి విష్ణువర్ధన్ రెడ్డి తండ్రి ప్రశాంత్ రెడ్డి, చర్లపల్లి కాప్రా మండలం, ఘట్కేసర్, మేడ్చల్ జిల్లా. 3.కాలువ వెంకటేష్ అలియాస్ కన్నా తండ్రి రాజలింగం వర్కర్ భారత్ నగర్ సిద్దిపేట్. 4.మహమ్మద్ సాదుల్ తండ్రి హాజీ, గాంధీనగర్ సిద్దిపేట ఫోన్ నెంబర్ పక్కన కూర్చున్న వ్యక్తి పేరు 5.మోతే ఆకాశ్ తండ్రి ప్రకాష్,6.నితీష్ యాదవ్ అలియాస్ మోనో తండ్రి ఉమేష్ యాదవ్,అశోక్ నగర్ కాప్రా మండల్ మేడ్చల్ జిల్లా. 7.తిరుపతి హరీష్ తండ్రి భిక్షపతి, 25 సంవత్సరాలు,ఎయిర్టెల్ వైఫై బ్రాడ్ బ్యాండ్ లో జాబ్ గ్రామం గర్నపల్లి , మండలం జఫర్ఘడ్ ,వరంగల్ జిల్లా కు చెందిన వారిని పోలీసులు పట్టుకున్నారు.రెండు కార్లలో ఏడుగురు వ్యక్తులు ఇట్టి గంజాయిని హైదరాబాద్ మరియు సిద్దిపేట నందు విక్రయించడానికి తరలిస్తున్నట్లుగా విచారణలో తేలింది.ఈ ఏడుగురు నిందితులను రిమాండ్ నిమిత్తం కోర్టు నకు తరలించడం జరిగిందని సీఐ తెలిపారు.

# రాష్ట్ర బి సి కార్పొరేషన్ చైర్మన్ గా నూతి శ్రీకాంత్ గౌడ్ నియామకం

**-హర్షం వ్యక్తం చేస్తూ, శుభాకాంక్షలుతెలిపిన ఓబీసీ నేతలులి వీరభద్రం, బమ్మిడి శ్రీనివాస్ యాదవ్.**



తరంగాలు /ఖమ్మం టౌన్

తెలంగాణ రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన నూతి శ్రీకాంత్ గౌడ్ కి మహానేత వైఎస్సార్ జన్మదినం రోజున పదవి రావడం చాలా సంతోషకరమని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ ఓబీసీ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీనివాస్ యాదవ్ లు హృదయపూర్వక దన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో వైయస్సార్ 75వ జయంతి వేడుకలు



మహేశ్వరం నియోజకవర్గం తరంగాలు

మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రచారకమిటీ కార్యవర్గ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బాలాపూర్ చౌరస్తా లో మరియు మందమాల్లమ్మ చౌరస్తా లో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి పండ్ల పంపిణి, అలాగే పలాభిషేకం చేసి ఘననివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితులుగా మాజీ శాసన సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చేన్న గారి లక్ష్మా రెడ్డి(కె ఎల్ ఆర్), మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణ రెడ్డి, మరియు టీపిసిసి సభ్యులు దేప భాస్కర్ రెడ్డి హాజరావగా, వీరితోపాటు కార్యక్రమంలో కార్పొరేటర్లు, కాంటెస్టెడ్ కార్పొరేటర్లు, నాయకులు, మహిళా నాయకులు, యువ నాయకులు తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి సామిడి చరణ్ రెడ్డి, ఎన్ఎస్ యుఐ నాయకులు, తదితరులు పాల్గొన్నారు...

# కొండూరు పెద్ద చెరువుకు దిక్కేవరు





**-చెరువు కింద వందల ఎకరాల్లో వ్యవసాయ భూములు.**
**-పంట వేయాలంటే భయమేస్తుంది అంటున్న రైతన్నలు..**
**-వాతావరణ శాఖ హెచ్చరికలతో గుబులు పడుతున్న రైతన్నలు..**
**-చెరువు తెగితే మైలారం రిజర్వాయర్ కి భారీ ముప్పే..**
**-7 లక్ష రూపాయలపై చిలుకు టెండర్.. ముందుకు రాని కాంట్రాక్టర్లు..**
**-యుద్ధప్రాతిపాదికన చెరువుకు మరమ్మత్తులు చెప్పించాలని ఎమ్మెల్యే కి రైతుల విజ్ఞప్తి..**

తరంగాలు/రాయపర్తి:

గత సంవత్సరం అకాల వర్షాలతో కొండూరు చెరువు సంపూర్ణంగా నిండి చెరువు కట్ట అలలతో కోతకు గురైంది .చెరువును కాపాడుకునేందుకు గండి కొట్టి నీటిని బయటకి పంపించారు.కాల క్రమేణా రోజులు గడిస్తున్న ఇప్పటివరకు ఆచెరువును తొంగిచూసినా నాథుడే లేక చెరువును పట్టించుకునే వారే లేరని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు.చేరువు క్రింద వందల ఎకరాలను సాగుచేసుకునే వారిమని ఈ సారి వర్షాకాలం మొదలైనప్పటికి కూడా ఇప్పటి వరకు చెరువును ఏ ఒక్కరూ కూడా పట్టించుకోకపోవడంతో పంటలను వేయాలంటే భయమేస్తుందని గ్రామ రైతులు అంటున్నారు.అంతే కాకుండా మైలారం రిజర్వాయర్ కి అతి సమీపంలో కేవలం 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న రిజర్వాయర్ పరిసర ప్రాంతాలలో పెద్ద గ్రామంగా ఉన్న కొండూరు చెరువు (దాదాపు 540 ఎకరాల విస్తీర్ణం) నుండి రియర్వాయర్ కి ఈ సారి కచ్చితంగా ప్రమాదం ఉందని రైతులు కరాకండిగా చెప్పుతున్నారు.దాదాపు 2 టీ.ఎం.సి లకే పరింతంగా నీటిని నిల్వ ఉంచే రియర్వాయర్ తలభాగానికి కొండూరు గ్రామంలో ఉన్న పెద్దచెరువు నుండి దాదాపు రిజర్వాయర్ లోకి సగభాగంగా వర్షపు నీరు గన్నారాం , రామారం, కేశవాపురం,కొలనుపల్లి, తో పాటుగా 12 చిన్న చిన్న కుంటల నీరు సైతం కొండూరు చెరువులోకి నీరు వెళుతుంది. దాని తర్వాత కొండూరు చెరువు నిండి మత్తడి ద్వారా తిరిగి మైలారం రియార్వాయర్ లోకి నీరు ప్రవేశించడంతో రిజర్వాయర్ గేట్లను యెత్తి వేస్తారు.ఈ క్రమంలో ఈ సారివర్షాలు కూడా అధికంగా ఉంటాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్నప్పటికి కూడా గత ప్రభుత్వ హయాంలో చెరువుకు గండి కొట్టి నీటిని బయటకి పంపినా ఇప్పటివరకు కూడా చెరువుపై తట్టెడు మట్టి పోయాకపోవడంతో రైతులు అటు అధికారులపై ఇటు నాయకులపై విచారం వ్యక్తం చేస్తున్నారు.ఇదిలా ఉండగా స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశాల. మేరకు చెరువు కట్ట మరమ్మత్తు కొరకు టెండర్ ప్రకటించిన కేవలం 7 లక్షల రూపాయల వర్క్ కావడంతో ఎవరు ముందుకు రావడానికి సహకరించడం లేదనీ మండల నాయకుల్లో చర్చ జరుగుతుంది అని విశ్వసనీయ సమాచారం.ఏది ఏమైనా ఈ సారి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీచేసిన ప్రమాదపు అంచుల్లో ఉన్న కొండూరు పెద్దచెరువును మరమ్మత్తులు చేయకపోతే ఈ సారి చెరువు తెగడమే కాకుండా మైలారం రిజర్వాయర్ కి ఒక్కసారిగా నీరు చేరడంతో ప్రమాదం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నప్పటికీ ఆలసత్వం వహించకుండ ఇప్పటికైనా ఎమ్మెల్యే త్వరగా స్పందించి చెరువు మరమ్మత్తులు యుద్ధ ప్రాతిపదికన చెపివ్వాలని కొండూరు గ్రామ రైతులు వేడుకుంటున్నారు.

# సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంచడమే సైబర్ వారియర్ల ప్రధాన కర్తవ్యం

**-వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**






తరంగాలు ప్రతినిధి/వరంగల్:

సైబర్ నేరగాళ్ల చేతుల్లో ప్రజలుమోసపోకుండా వారిలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించడమే సైబర్ వారియర్ల ప్రధాన కర్తవ్యమని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ర ఝా తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనర్ రేట్ సైబర్ క్రైమ్స్ విబాగం అధ్వర్యంలో కమిషనరేట్కు చెందిన సైబర్వారియర్లతో వరంగల్ పోలీస్ కమిషనర్ సోమవారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. సైబర్ క్రైమ్స్ విభాగం అధికారులు, వివిధ పోలీస్ స్టేషన్లకు చెందిన సైబర్ వారియర్లు పాల్గోన్న ఈ సమావేశంలో ముందుగా పోలీస్ కమిషనర్ స్టేషన్ల వారిగా నమోదయిన సైబర్ నేరాలపై ఆరా తీయడంతో పాటు సైబర్ నేరాల నియంత్రణకై సైబర్ వారియర్లు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ బాధితుల సొమ్మును దోచుకొని బాధితుల ఫిర్యాదుతో సైబర్ నేరస్థుడికి సంబంధించి బ్యాంక్ ఖాతాలను నిలిపేసిన కేసుల్లో తక్షణమే కేసులు నమోదు చేయాల్సి వుంటుందని.సైబర్ నేరాల్లోని నేరస్తులకు సంబంధించిన పి.టి వారేంట్లను పరిష్కరించడంతో పాటు,నిలిపివేసిన స్కైబర్ నేరగాళ్ళ బ్యాంక్ ఖాతాలోని డబ్బు తిరిగి బాధితులకు అందేవిధంగా అధికారులు ప్రభుత్వం సూచించిన ఎస్.ఓ.పిని అనుసరిస్తూ భాధితులకు సత్వరమే న్యాయం అందించేందుకు స్టేషన్ అధికారులు ముందుకు రావాలని. ప్రధానంగా ప్రజలు సైబర్ నేరాలకు గురవకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ నేరాలు జరిగే తీరుతెన్నులపై ప్రజలతో పాటు విధ్యార్థులు, యువతకు తెలియజేప్పే విధంగా సైబర్ వారియర్లు ముమ్మరంగా అవగహన కార్యక్రమాలు చేపట్టాలని,అలాగే పెండిరగ్ కేసులను పరిష్కరించే దిశగా స్టేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు.ఈ కార్యక్రమములో అదనపు డిసిపి రవి, సైబర్ క్రైమ్స్ విభాగం ఏసిపి విజయ్కుమార్, వర్టికల్స్ ఇన్చార్జ్ ఏసిపి జనార్ధన్ రెడ్డి, సైబర్ క్రైమ్స్ ఇన్స్ స్పెక్టర్ రవి, ఎస్.ఐలు చరణ్,శివతో ఇతర సిబ్బంది పాల్గోన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి జన్మదిన వేడుకలు





తరంగాలుప్రతినిధి/ జఫర్గగడ్ :

మండల కేంద్రంలో స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి జన్మదిన వేడుకలు ఘనంగా మండల పార్టీ అధ్యక్షులు నూకల ఐలయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పటాకులు పేల్చి సంబరాలు మీన్నంటేల నిర్వహించారు.ఈ సందర్భంగా వృద్ధులకు ,పేదవారికి పండ్లు పంపిణీ చేశారు.అదేవిధంగా స్కూలు పిల్లలకు కంపాక్స్ బాక్సులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ బిక్షపతి, బ్రహ్మారెడ్డి, రాజు, జిల్లా నాయకులు రాజేష్ నాయక్, మనోజ్ రెడ్డి, మాజీ ఎంపీపీ సుదర్శన్, మాజీ జెడ్పిటిసి బేబీ శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ కనకయ్య, మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు మండల జిల్లా నాయకులు అన్ని గ్రామాల కాంగ్రెస్ మండల అధ్యక్షులు కార్యదర్శులు కడియం అభిమానులు, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**